
ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
శుక్రవారం 13.06.2025 | సంపుటి : 11 సంచిక : 325 | పేజీలు : 12 వెల: రూ. 4/-
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV



# మహా విషాదం

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

## విమానంలో ఉన్న 242 మంది సజీవ దహనం

*గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం (జూన్ 12, 2025) మధ్యాహ్నం 1:38 గంటలకు ఎయిర్ ఇండియా విమానం (ఫ్లైట్ AI-171) టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే మేఘని నగర్ నివాస ప్రాంతంలో కూలిపోయి 242 మంది ప్రయాణికులు, సిబ్బంది దుర్మరణం చెందారు. లండన్‌కు బయల్దేరిన ఈ బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ చెట్టును ఢీకొని, భవనంపై పడి మంటల్లో చిక్కుకుంది. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ (2016-2021) కూడా ఉన్నారు, ఆయన కూతురిని కలవడానికి లండన్ వెళ్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. విమానంలో 169 భారతీయులు, 53 బ్రిటిష్, 7 పోర్చుగీస్, 1 కెనడియన్ ఉన్నారు. నివాస ప్రాంతంలో జరిగిన ప్రమాదం కారణంగా మరణాల సంఖ్య పెరిగే అవకాశముందని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. ఫైర్ ఇంజన్లు, ఎన్డీఆర్ఎఫ్, సీఆర్పీఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎయిర్ ఇండియా హాట్‌లైన్ (1800-5691-444) ద్వారా సమాచారం అందిస్తోంది.*

- మృతుల్లో 169 భారతీయులు, 53 బ్రిటిష్, 7 పోర్చుగీస్, 1 కెనడియన్, 12 మంది సిబ్బంది
- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- మృతుల్లో మాజీ సీఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హెూంమంత్రి అమిత్ షా
- నివాస ప్రాంతంలో ప్రమాదం వల్ల మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్
- అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్
- ఇదొక ఘోర విషాద ఘటన : విదేశాంగ శాఖ




**గాంధీనగర్, జూన్ 12 (జనంసాక్షి) :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం 1:38 గంటలకు ఎయిర్ ఇండియా విమానం (ఫ్లైట్ AI-171) టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే మేఘని నగర్ ఘోడాసర్ క్యాంప్ నివాస ప్రాంతంలో కూలిపోయింది. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి బయల్దేరిన ఈ బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ చెట్టును ఢీకొని, భవనంపై పడి మంటల్లో చిక్కుకుంది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం, విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది, మధ్యాహ్నం 1:39 గంటలకు పూర్తిగా కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది మిగతా 2లో..

### మాజీ సీఎం విజయ్ రూపానీ మరణం



విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ (2016-2021) ఉన్నారు, ఆయన లండన్‌లో నివసిస్తున్న తన కుమార్తెను కలవడానికి బయల్దేరారు. రూపానీ భార్య అంజలి లండన్‌లో ఉన్నారని, ఆమెను తీసుకురావడానికి ఆయన ప్రయాణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. రూపానీ పేరుతో ఉన్న బోర్డింగ్ పాస్ (మధ్యాహ్నం 12:10 గంటలకు) నెట్టింట వైరల్‌గా మారింది. ఆయన మరణాన్ని గుజరాత్ ప్రభుత్వం ధ్రువీకరించింది.

### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామ్మోహన్ నాయుడు, అమిత్ షాలతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని, నిరంతరం అప్‌డేట్‌లు అందించాలని ఆదేశించారు. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్, ఈ మాటలకందని విషాదంలో మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. విదేశీ ప్రయాణికుల ఉనికిని పరిగణనలోకి తీసుకుని, అప్‌డేట్‌లు సంబంధిత శాఖలతో పంచుకుంటామని తెలిపారు.

### ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## అక్కడ పనులు ఆపండి

### వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్

#### హైకోర్టులో పిటిషన్.. నివేదిక ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** నగరంలో మెట్రో రెండోదశ పనుల్లో భాగంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వారసత్వ కట్టడాలకు ప్రమాదం ఉందని హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారించిన ధర్మాసనం తాజా ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో మెట్రో పనులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వారసత్వ కట్టడాల పరిరక్షణపై ఎలాంటి అధ్యయనం లేకుండా వాటి సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్ట్ రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులు చేపట్టడాన్ని సవాలు చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్.. హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు- పలు కట్టడాల రక్షణకు ప్రమాదం పొంచి ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మార్గంలో పురాణి హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్పూరా టూంబ్ తదితర నిర్మాణాలున్నాయన్నారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి మూడు మిగతా 2లో..

## పిడుగుపాటుకు ఆరుగురు బలి

### ఆదిలాబాద్ జిల్లా పెందూర్‌లో 4, సాంగిడి, సోన్కాస్‌లో ఒకరు

### పులువురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రిలో చికిత్స



**ఆదిలాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్వేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మిగతా 2లో..

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

### 36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు



**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ మిగతా 2లో..

## చట్టం ఎవరికి చుట్టం కాదు

- చట్టం ముందు అందరూ సమానులే
- కాళేశ్వరం కమిషన్ ముందు కెసిఆర్ హాజరుపై కోదండరామ్



**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రజా సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్లే కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరయ్యారని ఎమెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మిగతా 2లో..

## ఢిల్లీలో భానుడి ప్రతాపం

52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి

2



## బడి బాట షురు

ముగిసిన వేసవి సెలవులు.. తెరుచుకున్న స్కూళ్లు

## జనంసాక్షి ఎడిటర్‌పై కేసు ఎత్తివేయాలి

### అదనపు డీజీపీ, ఐజీలకు టీయుడబ్ల్యూజే వినతి

**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం. రహమాన్‌పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. గురువారం నాడు టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం, అదనపు డీజిపి (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణలను కలిసి వినతి పత్రాలు అందించింది.

ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజైన జూన్ 4న, రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశాడని విరాహత్



పేర్కొంటూ.. హాల్ టిక్కెట్ ను సాక్ష్యంగా చూపించారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలను జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై మిగతా 2లో..

## జిల్లా ఇన్‌చార్జి మంత్రులు మారారు..!

**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల




శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు

### అమెరికాను హెచ్చరించిన ఇరాన్ !

ఒకవేళ చర్చలు విఫలమైన వేళ మాపై దాడులు : ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్ జాదా



9

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకొంటున్నాయి. ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ పూర్తిగా సిద్ధమైందని అమెరికా అధికారులు మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలో ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడి చేయొచ్చని వారు పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ కూడా కెన్నడీ సెంటర్‌లో మాట్లాడుతూ పశ్చిమాసియాలో పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. మరోవైపు ఆరో రౌండ్ అణుచర్చల కోసం ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ ఇరాన్ ప్రతినిధులతో సమావేశం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఇరాన్‌తో అమెరికా ఒప్పందం చేసుకోవడంపై ఇజ్రాయెల్ ప్రధాని విముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
13 జూన్ 2025
తెలంగాణ

## జనంసాక్షి ఎడిటర్‌పై కేసు ఎత్తివేయాలి

అక్రమ పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛను గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నమన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్‌పై చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ డిమాండ్ చేశారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరి, హెచ్.యూ.జె అధ్యక్షుడు శిగా.శంకర్ గౌడ్ లు ఉన్నారు.

## క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

### తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు

**జవహర్ నగర్, జూన్ 12(జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పరిధిలోని అరుంధతి నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. మృతి చెందిన చిన్నారులు దుర్గా ప్రసాద్ (11), సుబ్రహ్మణ్యం(8)గా గుర్తించారు పోలీసులు. చిన్నారులు అరుంధతి నగర్ లో వుండే బంధువుల ఇంటికి వచ్చారు. నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి ఆడుకునేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి శవాలుగా తేలడంతో తీవ్ర విషాదం చోటు-చేసుకుంది. అయితే చిన్నారుల కోసం కుటు-ంబ సభ్యులు వెతకగా ఆచూకీ లభించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చిన్నారుల కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో క్వారీ గుంతవైపు వెళ్లిన కొందరు వ్యక్తులు చిన్నారుల మృతదేహాలు నీటిలో తేలియాడడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు క్వారి గుంతలో శవాలుగా తేలడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు కుటుంబ సభ్యులు.

## మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన విమానం

### ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థుల మృతి దిగ్భ్రాంతి

### క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు.. మృతుల సంఖ్యపై సందిగ్ధం



**అహ్మదాబాద్,(జనంసాక్షి) :** గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్న క్రమంలో విమానం బిజె ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థుల హాస్టల్ భవనాలపై కూలింది. ఈ ప్రమాదంలో పలువురు వైద్య విద్యార్థులు మృతి చెందినట్లు తెలుస్తోంది. భోజన సమయం కావడంతో అధికశాతం మంది విద్యార్థులు హాస్టల్‌లోనే ఉన్నారు. అదే సమయంలో విమానం కూలిపోయింది. దీంతో పలువురు విద్యార్థులు మృత్యువాత పడినట్లు సమాచారం. విమానం హాస్టల్ భవనంపై కూలిపోవడంతో భవనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గాయపడిన వైద్య విద్యార్థులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లైట్ నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజ్ యూజీ హాస్టల్ భవనాలపై పడ్డాయి. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓ ఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది. కనీసం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు. ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు- చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు-, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు- చేశారు.

## ఢిల్లీలో భానుడి ప్రతాపం

దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపో తుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది. వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

## బడిబాట షురూ

**హైదరాబాద్,(జనంసాక్షి) :** బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచు కున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

## చట్టం ఎవరికి చుట్టం కాదు

అన్నారు. ఆయనహయాంలో రూ.లక్ష కోట్లు- వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, ఈ నేపథ్యంలో కేసీఆర్ విచారణకు హాజరైనందుకు కొందరు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం పార్టీ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్ జయంశంకర్, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పు చేస్తేం చట్టం ముందు ఎవరైనా నిలబడి సమాధానం చెప్పాల్సిందేనన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం కూలిపోయి, అప్పులు మాత్రం మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఎదుట కేసీఆర్ నిజాలు చెబితే బాగుంటు-ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వింటుందని, కేసీఆర్ పాలనలో అలాంటి అవకాశమే లేదన్నారు. రానున్న కాలంలో తెలంగాణ జనసమితిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేశ్, పల్లె వినయ్, నగర ప్రధాన కార్యదర్శి రాంచందర్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి పుష్పలతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆరుగురు బలి

మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## అక్కడ పనులు అపండి

వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ కోరారు. దీనికి అనుమతిస్తూ తదుపరి విచారణ వరకు చార్మినార్, ఫలక్‌నుమాల సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి పనులను చేపట్టరాదని ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది .వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై అధ్యయనం చేయకుండా పనులు చేపట్టడం చెల్లదన్నారు. హెరిటేజ్ రక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణ నిపుణులతో పాటు కమ్యూనిటీ- నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీతో అధ్యయనం చేయించాలని కోరారు. తెలంగాణ వారసత్వ కట్టడాల రక్షణ చట్టంతో పాటు- కేంద్ర పురావస్తు శాఖ చట్టం నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాకే పనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైల్వే పనులను నిలిపి వేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు.

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

- బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,జూన్ 12(జనంసాక్షి) :** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ- చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు-న్నాడు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఆరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

## కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

### ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్

**హైదరాబాద్,జూన్12(జనంసాక్షి)** :తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచా రం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల య్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినేటెడ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు-, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్ష లు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మ లు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేర ని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్‌ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

# మహా విషాదం



11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానంలో 230 ప్రయాణికులు (169 భారతీయులు, 53 బ్రిటిష్, 7 పోర్చుగీస్, 1 కెనడియన్) మరియు 12 మంది సిబ్బంది ఉన్నారు. అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ ప్రకారం, నివాస ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదం కారణంగా మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. సీటు 11Aలో ఉన్న ఒక వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎయిర్ ఇండియా ఈ ప్రమాదాన్ని ఎక్స్ వేదికగా ధ్రువీకరించింది.

**సహాయక చర్యలు మరియు దర్యాప్తు**

ప్రమాదం తర్వాత ఏడు ఫైర్ ఇంజన్లు, ఎన్డీఆర్ఎఫ్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. భారీ ఇంధన లోడ్ కారణంగా మంటలు తీవ్రమై, రెస్క్యూ కార్యకలాపాలు సవాలుగా మారాయి. 50 మృతదేహాలు వెలికితీయగా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) మరియు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు ప్రారంభించాయి. విమానానికి కెప్టెన్ సుమీత్ సభర్వాల్ (8,200 గంటల అనుభవం), కో-పైలట్ క్లైవ్ కుందర్ (1,100 గంటల అనుభవం) నేతృత్వం వహించారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి "మేడే" కాల్ వచ్చినట్లు నిర్ధారించారు.

**ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు నిలిపివేత**

ప్రమాదం తర్వాత అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశారు. ఎయిర్ ఇండియా హాట్‌లైన్ నంబర్ 1800-5691-444ను ఏర్పాటు చేసి, వివరాలను వెబ్‌సైట్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా అందిస్తోంది. ఈ ఘోర దుర్ఘటన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. విజయ్ రూపానీ మరణం రాజకీయ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. దర్యాప్తు పూర్తయిన తర్వాత ప్రమాద కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

### టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పుడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు.

## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు

### మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్



అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్ వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అంత పెద్ద ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. విశ్వాస్ ఎయిరిండియా విమానంలో సీట్ నెంబర్ 11ఆలో కూర్చుని ప్రయాణిస్తున్నాడు.హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలా భయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని అంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తేరుకున్న తరవాత వివరించాడు.


## ఎంతో ప్రయాణ చరిత్ర డ్రీమ్‌లైనర్ సొంతం



అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం కుప్పకూలింది. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ప్రమాదం జరిగింది. ప్రమాదం సమయంలో ప్రయాణికులు, సహాయక సిబ్బందితో కలిపి విమానంలో 242 మంది ఉన్నారు. విమానం కూలిన వెంటనే మంటల్లో చిక్కుకుంది. ప్రమాదానికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఇప్పుడు డ్రీమ్ లైనర్ విమానం ప్రత్యేకతల గురించి చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే, బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానాన్ని 2011లో ప్రవేశ పెట్టింది. బోయింగ్ సుదూర ప్రాంతాలకు ప్రయాణించే పాత విమానాల స్థానంలో బోయింగ్ డ్రీమ్ లైనర్‌ని తీసుకువచ్చింది. ఇది పెద్ద ఎలక్ట్రానిక్ డిమ్మబుల్ విండోలు, మెరుగైన ఏరోడైనమిక్స్ కోసం రేక్డ్ వింగ్‌టిప్స్ వంటి ఫీచర్లను కలిగి ఉంది. విమానంలో ఫ్రేమ్‌లో సగం కార్బన్ ఫైబర్‌రీన్ఫోర్స్డ్ పాలిమర్ నిర్మాణాన్ని కలిగి ఉంది. దీంతో బరువు తక్కువగా ఉండటంతో పాటు-, ఇంధన వినియోగం తక్కువగా ఉంటుంది. అందుకే అంతర్జాతీయంగా పలు విమానయాన సంస్థలు ఇంధన వినియోగం కోసం ఈ డ్రీమ్ లైనర్‌లను తమ ఫ్లీట్ లో చేర్చుకుంటు-న్నాయి. విమానంలో మొత్తం 300 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థం ఉంది. 2-క్లాస్ కాన్ఫిగరేషన్ కలిగి ఉంటుంది. 787-7 డ్రీమ్ లైనర్ ఒకేసారి 13,530 కి.మీ ప్రయాణించగలదు. అందుకునే దీనిని సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వినియోగిస్తుంటారు. ఇంధన సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన 787-8 డ్రీమ్ లైనర్ రెండు ఇంజన్లను కలిగి ఉంటుంది. ఎయిర్ ఇండియా కాకుండా అమెరికన్ ఎయిర్‌లైన్స్, బ్రిటిష్ ఎయిర్‌వేస్, జపాన్ ఎయిర్‌లైన్స్, ఖతార్ ఎయిర్‌వేస్ మరియు యునై-టె-డ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ క్యారియర్‌లు ఈ విమానాన్ని కలిగి ఉన్నాయి. 14 సంవత్సరాలలో 787 డ్రీమ్‌లైనర్ ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ప్రయాణికుల గమ్యస్థానాలకు చేర్చింది. విమానయాన చరిత్రలో ఏ ఇతర వైడ్ బాడీ జెట్ కూడా ఈ ఘనత సాధించలేదు. దీని డిజైన్, ఇంధన సామర్థం విమానయాన సంస్థలకు లాభాలు తెచ్చిపెట్టింది. తేలి-కై-న దీని నిర్మాణం కారణంగా, ఇది పాత విమానాల కన్నా 25 శాతం తక్కువ ఇంధనాన్ని ఉపయోగించుకుంటు-ంది. డ్రీమ్ లైనర్ ఫ్యామిలీలో 2000 కంటే ఎక్కువ ఆర్డర్స్ వస్తే, దీనిలో 26 శాతం 787-8 వేరియంట్ విమానాలు ఉన్నాయి.జనవరి 2023 నాటికి 386 యూనిట్లు- డెలివరీ చేయబడ్డాయి.







# విద్యార్థుల భవితను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

- కాస్మోటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్‌లోకి..
- విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, వసతి అందించాలి
- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలి
- నాలుగు నెలల అద్దె బకాయిలు విడుదల
- బీసీ సంక్షేమ శాఖ అధికారులతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్ (జనంసాక్షి) : విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. 2025-26 విద్యాసంవత్సరం బుధవారం నుంచి పునఃప్రారంభం కావడంతో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాల విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో, విద్యాబోధనలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని మంత్రి గారు పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవితవ్యం కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు. రాష్ట్రం, దేశం గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రేపటి భవిష్యత్ నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, బీసీ సంక్షేమ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగునెలల అద్దె బకాయిలు విడుదల చేసింది. భవనాల యజమానులతో సంప్రదించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో పరిశుభ్రత పాటించాలని, దోమల నుంచి రక్షణ కోసం నెట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, వసతి సామాగ్రి వెంటనే అందించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారులు నెలవారీ రిపోర్ట్స్ తెప్పించుకోవాలని, ప్రయత్న లోపాలు లేకుండా విద్యార్థులకు విద్య, వసతులు అందించాలన్నారు. ప్రభుత్వ పరంగా మౌలికసదుపాయాలు కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు విద్యార్థులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధింత ప్రిన్సిపాల్, వార్డెన్ ల దృష్టికి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసకోవాలని ఆయన అన్నారు. సరైన సదుపాయాలు లేని పాఠశాలను గుర్తించి వాటిని చక్కదిద్దే ప్రయత్నం చేయాలి. కిచెన్, వాటర్ ట్యాంక్ లు, మరుగుదొడ్లు, బాత్ రూంలు, పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తచెదారం తొలగించాలి. వసతి సదుపాయాలు సమగ్రంగా అందేలా చూడాలన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వారి కాస్మటిక్ చార్జీలు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఇందుకు సంబంధించి విద్యార్థులందరికీ బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేశారని, విద్యబోధనలో నాణ్యమైన ప్రమాణాలు పాటించాలని, ప్రతి విద్యార్థికి అన్ని సదుపాయాలు అందించి సంస్థ గర్వపడేలా వారి ఉన్నతి ఉండాలని అన్ని విషయాలను కూలంకుషంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి నెలవారి ఆరోగ్య పట్టికను సిద్ధం చేయాలని, ప్రతినెలా ఎత్తు, బరువు నమోదు చేయాలని, అకడమిక్ వ్యవస్థను పటిష్టం చేయాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేయాలని, రాష్ట్రస్థాయిలో పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో బీసీ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఫస్ట్ ప్లేస్‌లో ఉండాలని, ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ లో అకడమిక్ ప్రొఫైల్ తయారు చేయాలని, పదోతరగతి విద్యార్థి 8,9 తరగతల్లో వారి సబ్జెక్ వారి మార్కులు పరిగణనలోకి తీసుకుని, ఏ సబ్జెక్ లోనైనా వెనుకబడి ఉంటే ఆ సబ్జెక్ లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మంచి ఫలితాలు సాధిచడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతినెలా ఆర్ సి వోలు, డిబిసిడివో లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంబిసి సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీ లు తిరుపతి, మద్దిలేటి, ఎంబిసి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇవో అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జెడి ఇందిర తదితర ఉన్నతాధికారులు, ఆర్ సి వోలు, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్లు పాల్గొన్నారు.

# నూనె శ్రీధర్‌కు 14 రోజుల రిమాండ్

- చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు



హైదరాబాద్, జూన్12 (జనంసాక్షి) : నీటిపారుదల శాఖకు చెందిన కాళేశ్వరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ను రిమాండ్‌కు తరలించారు. మొత్తం 13 ప్రాంతాల్లో సోదాలు చేసిన ఏసీబీఅధికారులు.. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన కేసులో ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయనను గురువారం తెల్లవారుజామున చంచల్‌గూడా జైలుకు తరలించారు. కాగా ఆయన బ్యాంకు లాకర్లను ఓపెన్ చేయడానికి ఏసీబీ అధికారులు కస్టడీకి కోరనున్నారు. రూ. వందల కోట్లు అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఇప్పటికే ఏసీబీ గుర్తించింది. కాగా నీటిపారుదల శాఖకు చెందిన అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. చొప్పదండి డివిజన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పనిచేస్తున్న నూనె శ్రీధర్‌ను ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆయన అక్రమాస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకు పైనే ఉంటుందని సమాచారం. శ్రీధర్‌తో పాటు అతని బంధువులు, సన్నిహితులకు సంబంధించి.. హైదరాబాద్, కరీంనగర్, బెంగళూరులో 13 చోట్ల బుధవారం ఉదయం ఏకకాలంలో తనిఖీలు ప్రారంభించారు. కరీంనగర్‌లో శ్రీధర్‌ను అదుపులోకి తీసుకొని హైదరాబాద్ తరలించారు. బెంగళూరులో నాలుగు చోట్ల, హైదరాబాద్‌లో ఆరుచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. కరీంనగర్‌లోని కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయంలోనూ తనిఖీలు నిర్వహించారు. శ్రీధర్ అక్రమార్జనకు సంబంధించి భారీగానే ఆస్తులను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన గాయత్రి పంప్‌హౌస్ బాధ్యతలను శ్రీధర్ చూసేవారని, అక్కడ ఏర్పాటు చేసిన బాహుబలి మోటార్ల కొనుగోళ్లలో ఆయన కమీషన్లు తీసుకున్నారన్న ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలంలో నిర్మించిన భారీ పంప్‌హౌస్ బాధ్యతలు కూడా శ్రీధర్ చూశారని తెలుస్తోంది.

# మహేష్‌కుమార్‌ను కలిసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



హైదరాబాద్ (జనంసాక్షి) : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన తర్వాత మొదటిసారి న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భగా మహేష్ కుమార్ బొమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేలా,పార్టీ పటిష్ఠతకు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు మహేష్ కుమార్ గౌడ్‌కు ఉప్పల శ్రీనివాస్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు.

# బాలల హక్కులు కాపాడాలి

- భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు... బడిలో
- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి : బాలసంఘం, ఏఐవైఎఫ్

హైదరాబాద్ (జనంసాక్షి) : బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్ లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని బాలసంఘం మరియు ఏఐవైఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం - భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్‌లు మాట్లాడుతూ మన దేశంలో 14 సంవత్సరాలు లోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయకూడదని బాల కార్మిక వ్యతిరేక చట్టాన్ని 1986లో దేశంలో తీసుకొచ్చారని, వారిని నిర్బంధంగా బడిలో చేర్పించాలని.. నిర్బంధ విద్య ప్రవేశపెట్టడం, బాలల పోషణకు, వారి మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే ఆహారాన్ని అందించడం లాంటి చర్యలు చేపట్టడం, వారు చేస్తున్న సంస్థల్లో యజమానుల నుండి పెనాల్టీ రూపంలో వసూలు చేసి బాల కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుటకు అందించాలని చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. రెవెన్యూ, కార్మిక శాఖలు పర్యవేక్షిస్తూ బాల కార్మిక కుటుంబాలలో అవేర్నెస్ తీసుకొస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని వారు అన్నారు. బాలలకు జీవించే హక్కు, విద్యాహక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపై హక్కులు ఉన్నాయని అన్నారు. సామాజిక పరిస్థితులపై మాతృమూర్తులు అవగాహన పెంపొందించుకుని బిడ్డలను సరైన రీతిలో పెంచినప్పుడే శక్తివంతులైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏ సమాజమైతే మానవ హక్కుల్లో భాగంగా బాలల హక్కులకు భద్రత కల్పిస్తుందో ఆ సమాజమే ఉన్నత సమాజమని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ మండల విద్యాశాకాదికారి సుమన్ మాట్లాడుతూ బాల కార్మికులు పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు మూల్యంగా వారి శారీరక, మానసిక పెరుగుదల సక్రమంగా ఉండదన్నారు. వారిలో సహజంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు నశిస్తాయని. తల్లితండ్రులు యజమానుల దగ్గర తీసుకున్న అప్పు కోసం పిల్లలని తాకట్టు పెట్టుట వలన వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా పెద్దలు చేయాల్సిన పనుల్లో పిల్లలకు తక్కువ వేతనం వెచ్చించి పని చేయించుకోవచ్చని వారిని నియమించుకుంటారని, పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే దీనికి పరిష్కార మార్గం దొరుకుతుందని వారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పౌరులంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, కిషోర్... ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీఖాన్, సాయి భగత్, వంశీ, భరత్. పాల్గొన్నారు.



# నిషేధిత పత్తి విత్తనాలు లభ్యం

- ఇద్దరు వ్యక్తులపై కేసులు

చిట్యాల, జూన్ 11 (జనం సాక్షి): మండలంలోని నైన్ పాక,కుమ్మరి పల్లి గ్రామంలో గురువారం చిట్యాల ఎస్ఐ జి. శ్రవణ్ కుమార్,చిట్యాల ఏఓ తో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన బిక్కనూరు విజయ్, నైన్ పాక గ్రామానికి చెందిన సంఘ కుమార్ ల దగ్గర తెలంగాణ రాష్ట్రంలో సేద్యం చేయడానికి అనుమతి లేని పత్తి గింజలు ఆర్‌కొట్టొ - 999, బీజీ 5 32, ది క్యాప్టన్ పింక్ గార్డ్ 5జీ ఆరు ప్యాకెట్లు,4 అరకిలో విడి విత్తనాలు వాటి విలువ సుమారు 32,800 లభించగా సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ తెలిపారు. రైతులను మోసగించే చర్యలు చేపట్టిన ఏ ఒక్కరిని సహించేది లేదని వారు పేర్కొన్నారు.

# దేవాదాయ భూముల జోలికొస్తే పీడి యాక్ట్

- కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకుంటాం
- బోడుప్పల్‌లో దేవాదాయ భూములు పరిశీలించిన మంత్రి కొండా



బోడుప్పల్ (జనంసాక్షి) : దేవుడి భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన ఇంచు భూమిని సైతం కబ్జాకాకుండా చూస్తామని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. వరంగల్ పర్యటనకు బయలుదేరిన మంత్రి కొండా సురేఖకు మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, అజయ్ యాదవ్ ఫోన్‌చేసి అన్యాక్రాంతం అవుతున్న దేవాదాయ భూములను పరిశీలించాలని కోరారు. దీంతో మంత్రి సురేఖ స్థానిక ఆర్డిఓ, ఎంఆర్ఓ ఎండోమెంట్ ఉన్నతాధికారులతో చెంగిచెర్ల ఐఓసి వద్ద గల దేవుడి మాన్యాలు... వాటి సరిహద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మంత్రి మాట్లాడుతూ దేవుడు భూములను కబ్జా చేసే వాళ్లపై పీడీ యాక్టు పెట్టి శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### 1976లో అప్పగించారు : మంత్రి

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8లో 10.35 ఎకరాలు, 33/9లో 13 ఎకరాలు,33/10లో 6.23 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్‌కు భూ పట్టదారుల్కైన తోటకూర ఎల్లయ్య యాదవ్, ఇతరులు రామయ్య చౌదరి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందెవరైన సరే వదిలే ప్రసక్తే లేదని, కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర అర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పూర్తిస్థాయిలో కదిలిన అధికార యంత్రాంగం

సదరు సర్వే నెంబర్ల పరిధిలోని భూముల్లో పక్క సర్వే నెంబర్ల సహాయంతో జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి 17 ఎకరాలు, హర్ష అనే వ్యక్తి 16 ఎకరాల భూమిని అధికారులను పక్కదోవ పట్టించి బీఆర్ఎస్ హయాంలో అందులో విల్లాలు నిర్మించారు. ఈ భూముల అన్యక్రాంతంపై 2017లో తోటకూర వజ్రెష్ యాదవ్ 2019లో ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి మల్కాజిగిరి ఎంపీ హెూదాలో మేడ్చల్ కలెక్టర్, దేవాదాయ శాఖ కమిషనర్‌లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో సదరు భూములను ప్రోహిబిటెడ్ లిస్టులో చేర్చారు. భూ కబ్జాకు ఏకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కావడంతో అధికారులు చర్యలకు వెనుకంజ వేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్.. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖతో పాటు దేవాదాయ శాఖ కమిషనర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పూర్తిస్థాయిలో కదిలిన అధికార యంత్రాంగం సర్వే నిర్వహించింది. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో బోడుప్పల్ వంటి ప్రైం ఏరియాలో సుమారు 600 కోట్ల రూపాయల విలువైన దేవాదాయ భూములు కబ్జాలు గురికావడం, వజ్రేష్ యాదవ్‌పై దీనిపై వరుస ఫిర్యాదులు చేయడంతో సర్కారు అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ కూడా తీవ్రంగా స్పందించి.. మేడ్చల్ జిల్లా అధికార యంత్రాంగానికి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. ఇటీవలే హైడ్రా కూడా సందర్శించడం, అనంతరం రెవెన్యూ, దేవాదాయ అధికారులు సర్వే నిర్వహించడంతో నివేదిక సిద్ధమవుతున్నట్టు తెలిసింది.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

- మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం, జూన్ 12(జనంసాక్షి) : మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళల పేరునే అన్ని పథకాలను మంజూరు చేస్తున్నదని, నేడు ఇందిరమ్మ ఇళ్ళను సైతం మహిళల పేరునే మంజూరు చేస్తున్నామనిరాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం ఐటిడిఏ గిరిజన భవనంలో ఏటూరునాగారం, ఎస్ఎస్ తాడ్వాయి, కన్నాయిగూడెం, మంగపేట మండలాల్లోని నిరుపేదలకు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ఇందిరమ్మ గృహాల నిర్మాణ కోసం మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడమే కాకుండా సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్ల మంజూరుకు అనుమతిచ్చారని, మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆశించారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వం సంవత్సరానికి వెయ్యి ఇండ్లను కూడా మంజూరు చేయలేదని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, రుణాలు పొందుతున్న మహిళలు పలు వ్యాపారాలలో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# రైలు భోగిలో పుట్టింది అంబులెన్స్ ఎక్కింది



బాసర, జూన్12(జనంసాక్షి) : రైలు భోగిలో బాసర వద్ద పండంటి మగ బిడ్డకు ఓ తల్లి జన్మనిచ్చిన ఘటన గురువారం బాసర రైల్వే స్టేషన్ లో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే నిజామాబాదు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మహారాష్ట్ర లోని ధర్మబాద్ మండలం కర్కెల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరి (32) చికిత్స పొంది మహారాష్ట్రలోని కర్కెల్లి గ్రామానికి నిజామాబాద్ లో కాచిగూడ - నాగర్సోల్ రైలు ఎక్కింది.బాసర వద్ద పురిటి నొప్పులు రావడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు రైల్వే పోలీస్ సురేష్ , స్టేషన్ మేనేజర్ రవీందర్ కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అధికారులు స్థానిక అంబులెన్స్ కు కాల్ చేసి వెంటనే బైంసా ఆసుపత్రికి తరలించారు..తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్సు పైలెట్ నవీన్ తెలిపారు.రైల్వే అధికారులకు సిబ్బంది కి ప్రయాణికులు అభినందించారు.

## బహిరంగ వేలంపాట

తేదీ 19.06.2025 న ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ (MT Office) నందు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు పోలీస్ వాహనాల యొక్క పాత బ్యాటరీలు, పాత టైర్లు మరియు వాహనాల విడిభాగాలను (పాతవి) బహిరంగంగా వేలం వేయుటకు అధికారులు నిర్ణయించినారు కావున ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొని అట్టి సామాన్లు దక్కించుకోగలరు.

పోలీసు శాఖ, ఖమ్మం

# మన ఆలోచనలే మన జీవితం



మనిషి మనసు కోరికల పుట్ట. ఒక కోరిక తీరిన తర్వాత మరో కోరిక పుట్టుకొస్తుంది. కోరికలు పరస్పరం పోటీపడుతాయి. ప్రాధాన్యతను బట్టి ఏ కోరికలను ఎంపిక చేసుకోవాలో మనిషి నిరంతరం ప్రయత్నిస్తాడు. ప్రయత్నంలో భాగంగా ఆలోచనలు పుట్టుకొస్తాయి.

**పరోపకారం సమాజ అభివృద్ధి :** పరోపకారం మిథం శరీరంఅనే స్ఫూర్తి మానవుని జీవన శైలి అవుతే మనిషిలో పరుల హితమే తమ అభిమతమనే భావన వుంటే ఇతరులకు మంచి చేయాలనే ఆలోచనలే కార్యాచరణ అవుతే సమాజ అభివృద్ధికి దోహదడతాయి.

**చెడు ఆలోచనలు.. నేర ప్రవృత్తి :** చెడు ఆలోచనలు వ్యసనాలు సమాజంలో నేరపవృత్తిని సంఘ వ్యతిరేక ఆలోచనలకు ఆజ్యం పోస్తాయి. చెడును వదిలి మంచి అలవాట్లతో ఆలోచనలతో నిర్మల మనసుతో ఉన్నంతకాలం ఎలాంటి అపకీర్తి ఉండదు. మంచిని పెంచి మంచిని పంచే మానవీయత ఆవిష్కరించాలి.

**మంచి ఆలోచనలు.. ప్రగతిశీల సమాజం :** నిర్మలమైన మనసు పాజిటివ్ ఆలోచనలకు పుట్టినిల్లు. మంచిఆలోచనలతో మానవునికి ఆరోగ్యం ఆనందం అభివృద్ధి ప్రగతి పురోగతిని సాధ్యమై ప్రగతి శీల సమాజం ఏర్పడుతుంది.

**వ్యసనాలు.. మనిషి పతనం :** వ్యసనాలకు అలవాటైన వారికి వ్యసనాలను మానుకొమ్మని చెబితే మాటలు వినరు. నిప్పులోకి దూకే మిడతకు నిప్పు కాల్చేస్తుందనే విషయం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన వ్యక్తి తమ ఆర్థిక స్థితి ఆరోగ్యం సోషల్ స్టేటస్ దెబ్బతిస్తుంధనే వాస్తవాన్ని గ్రహించడు. వ్యసనాలు తాత్కాలిక సంతృప్తినిస్తాయి తాగుబోతు తాగుబోతులతో స్నేహం చేస్తాడు.

**మంచి స్నేహం.. సుస్థిర సమాజం :** మంచి స్నేహం సజ్జన సాంగత్యం సుస్థిర సమాజ ఏర్పాటుకు దోహదపడుతుంది.

**భయం.. భక్తి ఉండాలి :** మనిషి బాగుపడాలంటే కుటుంబ పెద్దల పట్ల భయం లేదా భక్తి ఉండాలి. సమాజంలోని ఆచారాలు కట్టుబాట్లు సంప్రదాయాలు పాటించాలి. చట్టాల పట్ల విధేయత ఉండాలి. భయం లేని కోడి బజార్లో గుడ్డు పెట్టినట్లు భయం భక్తి లేని వారు జీవితం తెగిన గాలిపటం లాంటిది. చేతులు కాలాక ఆకులు పట్టుకోకూడదు. ఆలోచించాలి అడుగు ముందుకు వేయాలి.

అనుభవజ్ఞుల సలహాలు సూచనలు పాటించాలి. మనిషి నైతికంగా పతనం కాకూడదు. మనిషికి మంచి అవకాశాలు వచ్చినప్పుడు చక్కగా ఉపయోగించుకోవాలి. అప్పుడు జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో వస్తారని ఏమో చేస్తారని భ్రమలో బ్రతకాదు. నీ బతుకు నీ జీవితం నీ చేతిలోనే ఉంటుంది. మనకు అక్కరకు రాని అంశాలు మనకు భయం కలిగించే విషయాల మీద బాధ కలిగించే వాటి మీద ఆలోచనలు కేంద్రీకరించడం మాని కావలసిన వాటిపై దృష్టి పెడితే మనం జీవితం మారుతుంది.

**అంతా మన మంచికే.. :** ఆశించింది జరగకపోతే అంతా మన మంచికే అనుకోవాలి .మనిషికి రోజుకు 60 వేల ఆలోచనలు మనసులోకి వస్తాయని పరిశోధనలు తెలుపుతున్నాయి. మనసుకు శిక్షణ ధ్యానంద్వారా మానసిక బలాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి.

**నా ఆలోచనలపై నాదే అధికారం :** నా ఆలోచనలపై నాదే అధికారం అని నా పనులు నేనే చేసుకోవాలనేది తరచుగా అనుకోవాలి . మన మనసు మన ఆధీనంలో ఉండాలి.

**సమస్యలు.. పరిష్కారం.. స్వయం సంకల్పం**

సమస్యల పరిష్కారంలో స్వయం సంకల్పం అంకితభావం భావం పట్టుదలను పెట్టుబడిగా పెట్టాలి. దేని గురించి ఎక్కువ ఆలోచిస్తామో దృష్టి దానిపై ఎక్కువ కేంద్రీకరిస్తాం అదే జీవితం. జీవితంలో ఎత్తు పల్లాలు ఉంటాయి. సుఖ దుఃఖాలు కావడి కుండల్లాంటివి. జీవితం రంగుల రాట్నం. సంతోషాలకు పొంగక సంక్షోభాలకు కుంగక స్థిర మనసుతో ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రయత్నించడమేపైననే మానవ జీవన సాఫల్యత ఆధారపడి ఉంటుంది.



**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**అధ్యక్షులు**
**తెలంగాణఎడ్యుకేషన్ ఫోరం, అధ్యక్షులు**
**తెలంగాణ వికాస వేదిక, కరీంనగర్**
**9440245771**

# టైగర్ జోన్ పేరిట ఆదివాసీల హక్కులకు మంగళం

అడవులు అంటే ఆదివాసీలు, ఆదివాసీలు అంటే అడవులు. ఆది మానవుల కాలం నుండి నేటికీ ఆదివాసీలు తమ జీవనాన్ని పచ్చని ప్రకృతి ఒడిలో, క్రూర మృగాల మధ్య అడవులను ప్రకృతిని కాపాడుతూ భవిష్యత్ తరాలకి ఆయువును ఇస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాబట్టే ఆంగ్లేయులు ఆదివాసుల స్థితిగతుల పై రీసెర్చ్ చేయాలని హైమాండ్ ని భారతదేశానికి తీసుకొచ్చారు. హైమన్ డార్ఫ్ భారతదేశంలోని అడవులు కొండలు, కోనలలో నివాసం ఉంటున్నటువంటి ఆదివాసీల స్థితిగతులపై పరిశోధన చేసి, ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలు భిన్నంగా ఉన్నాయి, వారికి ప్రత్యేక హక్కులు కల్పించాలని తన నివేదికని సమర్పించారు. అప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం చోటా నాగపూర్ టెన్ ఇన్ సి యాక్ట్ 1908, సంతాల్ పర్గనాస్ టెన్యూరీ యాక్ట్ లాంటి చట్టాలను తీసుకొచ్చి ఆదివాసుల అధీనంలో ఉన్న భూములను, ఇతరులకు అమ్మకుండ, ఇతరులు కొనకుండా ఆదివాసుల భూములను హక్కులను కాపాడే ప్రయత్నం చేశారు. స్వాతంత్రం తర్వాత భారత రాజ్యాంగం ఆదివాసులకు ప్రత్యేక రాజ్యాంగం ప్రత్యేక హక్కులు కల్పించింది అదే 1959, 1970 ఆదివాసి భూ రక్షణ చట్టం, పేసా చట్టం 1996 లాంటి చట్టాల ద్వారా ఆదివాసుల భూములను హక్కులను కాపాడడం కోసం భారత రాజ్యాంగం ఇలా ఆదివాసీలకి ప్రత్యేకమైన హక్కులను ఇవ్వడం జరిగింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను కాలరాస్తున్నారు. టైగర్ జోన్, కారిడార్, అభయారణ్యం లాంటి పేర్లతో ఆదివాసి గూడాలను ఖాళీ చేసింది ఇక్కడ పులులు సింహాలు ఏనుగులు తిరుగుతున్నాయి కాబట్టే మీ మనుగడకు ముప్పు అని వారిని నిలువునా నిర్వాసితులను చేస్తున్నారు. ఆదివాసీలు పోడు వ్యవసాయం పేరుతో అడవులను నాశనం చేస్తున్నారని వారిపై అక్రమ కేసులు బనాయించి కర్మగారాలకి పంపిస్తున్నారు. నాగరికత తెలియని ఆదివాసీలు అంటే (న్యాయస్థానాలు, న్యాయవాదులు, చట్టాలు) తెలియక వేలమంది కర్మగారాల్లోనే మగ్గుతున్నారు.

అటవీ హక్కుల చట్టం 2006 ఉన్న నిరుపయోగంగా ఉంది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఆదివాసుల పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో సిర్పూర్ కాగజ్నగర్, బెజ్జూర్, వాంకిడి, కెరమేరీ, తిర్యాని, సిర్పూర్ యు ఈ ప్రాంతాలను టైగర్ జోన్ గా చేసే ప్రయత్నం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. అయితే ఆసిఫాబాద్ నియోజకవర్గం మొత్తం ఏజెన్సీ ఏరియా, సిరిపూర్ నియోజకవర్గంలో కూడా సగం ఏజెన్సీ ఏరియా నే ఉంది, ఇక్కడ కొన్ని ప్రత్యేక చట్టాలను, రాజ్యాంగం ఆదివాసులకు కల్పించడం జరిగింది అదే పేసా చట్టం. ఆదివాసీలకి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను చట్టాలను బేఖాతరు చేస్తూ ఆదివాసుల అనుమతి లేకుండా టైగర్ జోన్ ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, మంత్రివర్గ క్యాబినెట్ టైగర్ జోన్ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తా ఉంది. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతూ నన్ను ఎవరూ చూడడం లేదని అనుకుంటుంది అలా ఉంది తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి పరిస్థితి. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ మాజీ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అటవీ హక్కుల చట్టం ద్వారా కొంతమంది ఆదివాసులకి పట్టాలు ఇవ్వడం జరిగింది. తర్వాత వచ్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వం కూడా కొంతమందికి ఇవ్వడం జరిగింది. తర్వాత వచ్చింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కొంతమందికి పట్టాలు ఇచ్చారు. ఇక్కడి వరకు బాగానే ఉంది కథ ఇప్పుడు మొదలవుతుంది. రాజశేఖర్ రెడ్డి గారు ఇచ్చినటువంటి పట్టాలు చెల్లవంటూ, అవి పాత పట్టాలు అంటూ ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు పోడు వ్యవసాయం చేస్తున్నటువంటి ఆదివాసి రైతులను బెదిరిస్తూ ట్రాక్టర్లతో దున్ననియ్యకుండా పోలీసులతో పాహారకాయిస్తూ, ఆదివాసుల పైన దౌర్జన్యం చేయిస్తుంది. ఇంకోవైపు ఇందిరా సౌర గిరిజల వికాసం పేరుతో పోడు వ్యవసాయం చేస్తున్నటువంటి ఆదివాసీలు పోడు భూములలో బోరు వేసుకుని వ్యవసాయం చేయవచ్చని ఈ పథకాన్ని తీసుకువచ్చి, టైగర్ జోన్ పేరుతో ఆదివాసి గుడాలను ఖాళీ చేసే ప్రయత్నం చేస్తా ఉంది. ఇంకోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ఆదివాసి గ్రామాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అక్కడ అందరికీ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. పైలెట్ ప్రాజెక్టులో గుర్తించబడినటువంటి గూడాలలో ఇల్లు వచ్చినటువంటి వాళ్ళు ఇంటి నిర్మాణం కోసం పునాదులు తాగుతా ఉంటే ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇది రిజర్వ్ ఫారెస్ట్ ఇక్కడ మీరు ఇల్లు కట్టుకోవడానికి వీలు లేదని పనులను నిలిపి వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు పైలెట్ ప్రాజెక్టులో గుర్తించబడినటువంటి గూడాలు రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్నాయో లేవో అక్కడ ఆదివాసులు ఎంత కాలం నుండి నివాసం ఉంటున్నారో తెలియద ?




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల కాళ్ళ కింద ఉన్నటువంటి భూగర్భ గనులను పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టేటప్పుడు ఎన్విరాల్ మెంటల్ యాక్ట్ (పర్యావరణ చట్టాలు), ఆదివాసీల హక్కులు చట్టాలు అడ్డురావు, కానీ ఆదివాసులు దేశానికి పట్టెడన్నం పెట్టడానికి పోడు వ్యవసాయం చేసి జీవనం కొనసాగిస్తా ఉంటే రిజర్వ్ ఫారెస్ట్,కారిడార్, టైగర్ జోన్, అభయారణ్యం లాంటి జంతు రక్షణ చట్టాలు అటవి రక్షణ చట్టాలు, పర్యావరణ చట్టాలు అడ్డొస్తా ఉంటాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఇనుప ఖనిజాల తవ్వకాలకు లాయిడ్స్ మెటల్స్ ఎనర్జీ లిమిటెడ్ అనే సంస్థకు 26 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజాల తవ్వకాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థకు ఇచ్చినటువంటి అటవీ భూమి అంత కూడా భమ్రాగడ్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉంది. రిజర్వ్ ఫారెస్ట్ లో గనీ తవ్వకాలు చేయాలంటే 900 హెక్టార్లకు పైగా అడుగులను తొలగించి, లక్షకు పైగా చెట్లను నరికివేసి ఘనీ తవ్వకాలు చేయాల్సి ఉంటుంది. ఈ రిజర్వు ఫారెస్ట్ లో ఉన్న సహజ సంపదను అమ్ముకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఎటువంటి పర్యావరణ, అడవి రక్షణ చట్టాలు, వన్యప్రాణుల సంరక్షణ చట్టాలు అడ్డ రావు, కానీ ఆదివాసీలు ఇల్లు కట్టుకొని నివాసం ఉండాలన్నా, పోడు వ్యవసాయం చేయాలన్న, ఆదివాసులు సాదుకొనేటటువంటి ఆవులు, మేకలు, గొర్రెలు, అడవిలో మేపాలంటే పర్యావరణ చట్టాలు, అటవీ హక్కుల చట్టాలు, వన్యప్రాణుల సంరక్షణ చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి గుర్తుకొస్తుంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తే సంసారం, ఆదివాసులు భవిష్యత్ తరాలకు ఖనిజ సంపదను భవిష్యత్తు తరాలకి అందించడానికి ఇక్కడ తవ్వకాలు చేయొద్దు, అని పోడు వ్యవసాయం చేస్తుంటే వ్యభిచారం అవుతుంది. నక్సలైట్ల పేరుతో దేశద్రోహం పేరుతో కర్మాగారాల్లోనే తమ శేష జీవితాలు గడిపే విధంగా కేసులు బనాయించి కర్మగారాలకు పంపిస్తా ఉన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో నక్సలైట్ల పేరుతో ఆదివాసులను కాల్చి చంపి ఎన్కౌంటర్ కథలు అల్లుతున్నారు. ఇక్కడ వన్యప్రాణులు అయినటువంటి పులులు సింహాలు వివిధ అడవి జంతువులు కూడా నివాసం ఉంటున్నటువంటి ఆదివాసులపై పోడు వ్యవసాయదారులపై దాడి చేస్తే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై గాని, జిల్లా ఉన్నత అధికారులపై గాని, ఫారెస్ట్ అధికారులపై గాని, ఎటువంటి కేసులు ఉండవు. అదే ఆదివాసీలు ఆత్మరక్షణ కోసం దాడి చేస్తున్నటువంటి క్రమంలో వన్యప్రాణులు చనిపోతే వారిపై కేసులు కర్మాగారాలకు పంపిస్తారు ఇదేం ప్రజాస్వామ్యం ? ఆర్టికల్ 14 సమానత్వపు హక్కు అంటే ఇదేనా ? ఆదివాసులకు గూడాల్లో ఉండి జీవించేటటువంటి హక్కు ఆర్టికల్ 21 ఆదివాసులకు వర్తించదా ? ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమని చెప్పుకునేటటువంటి మనదేశంలో, ప్రభుత్వానికి ఓ చట్టం, ప్రజలకు ఓ చట్టం ఉంటుందా ? ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానంగా ఉండాలి కదా ! ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశత్వాన్ని వీడి ఆదివాసి ప్రాంతాల్లో ఎటువంటి ఘనితవ్వకాలు చేయాలన్న, మొక్కలు నాటాలన్న 2006 అటవీ హక్కుల చట్టానికి లోబడి, పీసా చట్టం ద్వారా గ్రామ సభ పెట్టించి, పీసా గ్రామ సభ ఆమోదంతో అదేవిధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేసి, ప్రజా అభిప్రాయంతో టైగర్ జోన్ పైన కానీ, పోడు భూముల విషయంలో కానీ ముందుకు సాగాలి. అప్పుడది ప్రజాస్వామ్యయుతంగ ప్రజలకు ప్రభుత్వానికి గౌరవప్రదంగా ఉంటుంది.




**కుద్మేత శ్రీనివాస్**
**సామాజిక కార్యకర్త**
**9177166152**

# న్యాయస్థానాల స్థానాన్ని తూటాలు భర్తీ చేస్తున్నాయి

ఏ నేరమైనా, న్యాయస్థానాల్లో నిరూపించబడి శిక్ష ఖరారు కాబడుతుందని ప్రజలందరికి ఉన్న ఒక విశ్వాసం. కాని కొనసాగుతున్న కగార్ హత్యాకాండ న్యాయస్థానాలతో ప్రమేయం లేకుండానే కేవలం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ఆదివాసులను ఉద్యమకారులను ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపి ఉద్యమాన్ని నిర్మూలిస్తామని ముహూర్తాలు ప్రకటించుకునే స్థితిలోకి ప్రజాస్వామిక ప్రభుత్వాలు దిగజారి పోయాయి. గతంలో ఎన్కౌంటర్లంటే ఎదురు కాల్పులని రెండు సాయుధ గ్రూపుల మధ్య జరుగుతున్న కాల్పులను ఎదురు కాల్పులుగా భావించి అందులో అటువైపు ఇటు వైపు మరణాలు సంభవిస్తాయని భావించేవాళ్ళం. చివరికి అవి కూడా బూటకంగా మారే సరికి పౌరహక్కుల సంఘం సుదీర్ఘ కాల న్యాయ పోరాటం తర్వాత ప్రతీ ఎన్కౌంటర్ పై హత్యానేరం నమోదు కావాలని దానిలో పోలీసులు, నిర్దోషులుగా ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరిపామనే విషయం నిరూపణ కావాలని న్యాయస్థానం పేర్కొన్నది. అప్పటి వరకు పాల్గొన్న పోలీసులందరి మీద హత్యానేరం కేసు నమోదు చేయాల్సిందిగా తీర్పు ఉంది. కానీ అమలు జరగడం లేదు. మానవ హక్కుల కమీషన్ నివేదికల ప్రకారమే 2012 నుంచి 2021 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా 1346 ఎన్కౌంటర్లు జరిగాయి. ఏ ఎన్కౌంటర్ మీద న్యాయవిచారణ గాని జరగలేదు. ఇలా ఎన్కౌంటర్ల పేరుతో ప్రభుత్వానికి పడని వ్యక్తులనందరినీ చంపి ఎన్కౌంటర్గా ప్రకటించే స్థితికి ప్రభుత్వాలు దిగజారిపోయాయి. దీనికి ఏ ప్రభుత్వం మినహాయింపు కాదు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే బాటలో ప్రయాణిస్తున్నాయి. అది పూర్తిగా చట్టవ్యతిరేక విధానం.

1 జనవరి 2024 నుంచి ప్రారంభమైన ఆపరేషన్ కగార్కు ఒక ప్రత్యేకత ఉంది. అది నిర్మూలిస్తాం, ఖతం చేస్తామని స్పష్టంగా ప్రకటించి ఈ ఆపరేషన్ను కొనసాగిస్తూ ఉన్నది. దీనిలో ఇప్పటికే దేశంలో ఉన్న అన్ని సాయుధ బలగాలన్ని కూడా ఈ ఆపరేషన్లో నిమగ్నమై ఉన్నాయి. ఏఏ బలగాలు ఏ స్థాయిలో పయనం చేస్తాయన్నది ఒక స్పష్టమైన నివేదిక ఇవ్వడంలో ప్రభుత్వం భయపడుతున్నది. అంతే కాక సాయుధ బలగాల క్యాంపులు ఎన్ని ఉన్నాయనే స్పష్టమైన నివేదికను ఇప్పటి వరకు ప్రకటించలేదు. కానీ ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండ 18 నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతున్నది. అయితే స్పష్టంగా ప్రభుత్వాలే హత్య చేస్తామని బలగాలను దింపి ఆదివాసీలను మావోయిస్టులను చంపిన తరువాత ఎన్కౌంటర్గా ప్రకటిస్తున్నాయి. నిజంగా ఇది ఎన్కౌంటర్ అయితే గత 50 ఏళ్ళుగా దేశవ్యాప్తంగా హక్కుల సంఘాలు చేస్తున్నదేమిటి, నిజ నిర్ధారణ చేసి అది నిజమైన ఎన్కౌంటరా? భూటకమా? అని స్పష్టపరుస్తూ వచ్చింది. అదే విధానం ఇప్పుడు కూడా కొనసాగాలి కదా. ఎందుకు చత్తీస్ఘడ్లోని బస్తర్ ప్రాంతాన్ని నిషేధ ప్రాంతంగా మార్చి ఏ హక్కుల సంఘాన్ని కూడా నిజనిర్ధారణ చేయనీయకుండా నిర్బంధాన్ని అమలు పరుస్తున్నారు? అది నిజమైన ఎన్కౌంటర్ అయితే ప్రభుత్వాలు హక్కుల సంఘాలను ప్రజాస్వామిక వాదులను విచారణ నిమిత్తం ఆహ్వానించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది కదా. అదీ కాక అక్కడ ఉన్న ప్రజాస్వామిక వాదులను హక్కుల సంఘాల కార్యకర్తలపై కూడా తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తూ నిజనిర్ధారణను చేయనీయడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే అది ఒక పోలీసు రాజ్యంగా కొనసాగుతున్నది. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో రాజ్యాంగం అమలు కావాల్సిన చోట పోలీసులే న్యాయనిర్ణేతలుగా మరినట్లుగా తూటాలతో చంపేసి శాంతి భద్రతలు కాపాడినట్లుగా ప్రకటనలు చేస్తున్నాయి. కానీ ఒక వైపు ప్రభుత్వం ప్రజాస్వామికంగా పరిపాలన చేయకుండానే వేలాది సాయుధ బలగాలను దింపి బస్తర్ ప్రాంతాన్ని బందూకుల మయం చేసింది. నిరాయుధులైన ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో నిత్యం వేటాడుతూ ఉన్నది. దానికి మావోయిస్టుల సాకును ప్రధానంగా ఎజెండా మీదికి తీసుకువస్తుంది. కానీ నిజంగానే మావోయిస్టులతో అభివృద్ధి జరుగుతున్నదో, విధ్వంసం జరుగుతున్నదో ఒక చర్చను, రెఫరెండమ్ను నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నది. కానీ అటువంటి ప్రత్యామ్నాయాల వైపు ప్రభుత్వాలు పయనించకుండా కేవలం అణచివేతనే సాధనంగా చేసుకొని రెండున్నర దశాబ్దాలుగా గ్రీన్హంట్ సమాదాన్ల పేరుతో ఎన్కౌంటర్ హత్యాకాండను కొనసాగించారు. ఆ కాలంలలో ఒక మేరకు ఎన్కౌంటర్ అంటే ఎన్కౌంటర్గానే సాగాయి. కానీ ఆపరేషన్ కగార్ ఎన్కౌంటర్ అనేది లేనేలేదు. కేవలం కోవర్టుల ద్వారా ఆచూకి తెలుసుకోవడం వేలాది బలగాలు చుట్టుముట్టడం 60 నుంచి 72 గంటల వరకు ఏకబిగిన కాల్పులు జరిపి ఎంత మంది ఉంటే అంత మందిని ప్రాణాలతోదొరికిన వారిని కూడా చిత్రహింసలు పెట్టి కాల్చి చంపి ఎన్కౌంటర్గా ప్రకటించారు. ఇంకా ఏ మేరకు పోయారంటే తను శవాలను కుటుంబ సభ్యులకు ఇవ్వద్దనుకుంటే ఆ నిర్ణయాన్ని కూడా అమలు పరిచే విధంగా కుటుంబ సభ్యులను విపరీతంగా బెదిరించడం దానికి బెదరకపోతే కుటుంబ సభ్యులను భయపెట్టి అక్కడే శవాల దహన ప్రక్రియను కొనసాగించారు. ఇలా ఆపరేషన్ కగార్ పేరుతో పట్టుకోవడం, కాల్చి చంపడం, శవాలను దహనం చేయడం, అనే ప్రక్రియతో నిజంగా దేశంలో ప్రజాస్వామ్యం లేదు, రాజ్యాంగం అమలు అసలే లేదు, ప్రభుత్వాలు ఏది అనుకుంటే అది చేయగలగుతుందని ప్రజలందరికి స్పష్టమైన కాలంలో ఆపరేషన్ కగార్ హత్యాకాండ నడుస్తున్నది. ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టపరచిన తర్వాత ప్రజలు తమ వ్యతిరేకతను, నిరసనను తమ తమ విధానాల ద్వారా ప్రభుత్వాలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అది ఎందుకు అంటే, ప్రజలుగా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలను కుంటున్నాం. ఒక వైపు మావోయిస్టులు రాజ్యాంగాన్ని దిక్కరిస్తారని ప్రచారం చేస్తూనే మరొక వైపు తానే రాజ్యాంగాన్ని కార్పొరేట్లకు అనుకూలంగా మార్చేస్తూ చట్టబద్ధ పాలనను కోరుకుంటున్న ఆదివాసీలపై హత్యాకాండను కగార్ రూపంలో కొనసాగిస్తున్నది. ఇది ఆదివాసీలకు మావోయిస్టులకే పరిమితం కాని హత్యాకాండ. ఎలాగైతే శ్రీకాకుళ పోరాటంతో ప్రారంభమైన ఎన్కౌంటర్ హత్యాకాండ అన్ని రంగాలలో, అన్ని నేరాలలో ఎలా ప్రవేశించబడిందో అదే విధంగా కగార్ హత్యాకాండ కూడా అన్ని రూపాలలోకి నెట్టబడుతుంది. అది ప్రభుత్వాలు కార్పొరేట్లకు మద్దతుగా నిలబడినంత కాలం మన దేశ సహజ సంపద వాళ్ళకివ్వాలి అనుకున్నంత కాలం మన దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అమలు కావు. ప్రభుత్వాలు ఇప్పటికైనా తమ తప్పులను అంగీకరించి సరిదిద్దుకునే ప్రక్రియలో కొనసాగినట్లయితే భారతీయ జనతా పార్టీ అరాచక విధానం పట్ల కొద్దిగానైనా ఆలోచిస్తాయి. లేకపోతే రాజ్యాంగం ప్రజాస్వామ్యం విఫలమైన చోట్ల ప్రత్యామ్నాయ మార్పు కోసం ప్రజలు పయనించడం తప్పనిసరి. దానిని ఎవరూ అడ్డుకోలేరు. ప్రభుత్వాలు మేము నిలువరించ గలమని అనుకుంటున్నాయేమో కానీ ప్రజల శక్తి ముందు ఏ ప్రభుత్వమైనా పడిపోవాల్సిందే. కేవలం తూటాలతోటే పాలన చేద్దామని ప్రభుత్వాలు భావిస్తే 140 కోట్ల ప్రజలకు తుపాకులు, తూటాలను అందజే యండి, అప్పుడు న్యాయపోరాటంలో ఎవరు విజయవంతులు అవుతారో ఆచరణ తెలుస్తుంది. కేవలం నీ దగ్గరే ఆయుధాలు పెట్టుకొని సాయుధ బలగాలను పెట్టుకొని నేను తూటాలతో, బాలగాలతో తీర్పు చెబుతానంటే చెల్లదు కాక చెల్లదు.



**ఎన్. నారాయణ రావు**
**ప్రధాన కార్యదర్శి**

# ఇంపీరియలిజం.. ది హైయెస్ట్ స్టేజ్ ఆఫ్ క్యాపిటలిజం

వ్లాదిమిర్ లెనిన్ రచించిన "ఇంపీరియలిజం: ది హైయెస్ట్ స్టేజ్ ఆఫ్ క్యాపిటలిజం" (1916) అనేది మార్క్సిస్ట్ సిద్ధాంతంలో ఒక ముఖ్యమైన గ్రంథం, ఇది ప్రపంచ పెట్టుబడిదారీ విధానం ఏకాధిపత్య మరియు సామ్రాజ్యవాద దశలోకి పరిణామం చెందడాన్ని విశ్లేషిస్తుంది. "ఎన్సైక్లోపీడియా బ్రిటానికా" మరియు ఇతర విద్వాంసుల సమాచారం ఆధారంగా, ఈ వ్యాసం లెనిన్ వాదనలను, వాటి చారిత్రక సందర్భాన్ని, సిద్ధాంతాత్మక సహకారాలను మరియు పరిమితులను విమర్శనాత్మకంగా పరిశీలిస్తుంది. లెనిన్ రచన 20వ శతాబ్దం ప్రారంభంలోని ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవడానికి ఒక బలమైన ఆధారాన్ని అందించినప్పటికీ, మార్క్సిస్ట్ సిద్ధాంతాలపై దాని గట్టి ఆధారపడటం మరియు ఎంపిక చేసిన సాక్ష్యాలు విమర్శకు గురిచేస్తాయి.

**చారిత్రక సందర్భం నాలుగు ప్రధాన వాదనలు**

మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో, సామ్రాజ్యవాద ఘర్షణలు మరియు వలస రాజ్య పోటీలు ఉధృతంగా ఉన్న కాలంలో లెనిన్ "ఇంపీరియలిజం" రచించాడు. "ఎన్సైక్లోపీడియా బ్రిటానికా" ప్రకారం, కారల్ మార్క్స్ జీవన కాలం నుండి పెట్టుబడిదారీ విధానం పరిణామం చెందిన తీరును విశ్లేషించడం ద్వారా మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని నవీకరించడం లెనిన్ లక్ష్యం. పెట్టుబడిదారీ విధానం ఏకాధిపత్యాలు, ఆర్థిక పెట్టుబడి మరియు సామ్రాజ్యవాద విస్తరణలతో కూడిన కొత్త దశలోకి ప్రవేశించిందని ఆయన వాదించాడు. సామ్రాజ్యవాదం యొక్క ఐదు ప్రధాన లక్షణాలను లెనిన్ గుర్తించాడు: (1) ఉత్పత్తి మరియు పెట్టుబడి ఏకాధిపత్యాలుగా కేంద్రీకృతం కావడం, (2) బ్యాంకు మరియు పారిశ్రామిక పెట్టుబడి కలిసి ఆర్థిక పెట్టుబడిగా మారడం, (3) వస్తువుల కంటే పెట్టుబడి ఎగుమతి, (4) అంతర్జాతీయ ఏకాధిపత్య సంఘాల ఏర్పాటు, (5) పెట్టుబడిదారీ శక్తుల మధ్య ప్రపంచ భూభాగ విభజన.

సామ్రాజ్యవాదం అనేది పెట్టుబడిదారీ విధానం యొక్క "అత్యున్నత దశ" అని, ఇక్కడ ఏకాధిపత్య ఆర్థిక పెట్టుబడి ఆధిపత్యం చెలాయిస్తుందని, వలస దేశాలను దోపిడీ చేయడం ద్వారా లాభాలను కొనసాగించడం, అనివార్యంగా యుద్ధాలు, విప్లవాలకు దారితీస్తుందని లెనిన్ ప్రధాన వాదన. ఆయన జాన్ ఎ. హాబ్సన్ రచన "ఇంపీరియలిజం" (1902) మరియు రుడాల్ఫ్ హిల్ఫెర్డింగ్ రచన ఫైనాన్స్ క్యాపిటల్ (1910) నుండి తీవ్రంగా ప్రభావితమయ్యాడు, వాటి ఆలోచనలను మార్క్సిస్ట్ ఆధారంలో సమగ్ర పరిచాడు. పెట్టుబడి ఏకాధిపత్యం ఒక పరాన్నజీవి పాలక వర్గాన్ని సృష్టిస్తుందని, సామ్రాజ్యవాద దేశాలు అభివృద్ధి చెందని ప్రాంతాలను దోపిడీ చేస్తాయని లెనిన్ వాదించాడు.

**సిద్ధాంతాత్మక సహకారాలు:** లెనిన్ రచన "ఇంపీరియలిజం" మార్క్సిస్ట్ సిద్ధాంతానికి ముఖ్యమైన సహకారం, ఎందుకంటే ఇది మార్క్స్ యొక్క పెట్టుబడిదారీ విశ్లేషణను ప్రపంచ స్థాయికి విస్తరించింది. "ఎన్సైక్లోపీడియా బ్రిటానికా" ప్రకారం, లెనిన్ రచన అభివృద్ధి చెందని దేశాలలో సోషలిస్ట్ విప్లవాలకు సిద్ధాంతాత్మక ఆధారాన్ని అందించింది, విప్లవాలు అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో జరుగుతాయనే సాంప్రదాయ మార్క్సిస్ట్ దృక్పథాన్ని సవాలు చేసింది. వలస దేశాల దోపిడీని హైలైట్ చేయడం ద్వారా, లెనిన్ ప్రపంచ అసమానతలను గుర్తించాడు, సామ్రాజ్యవాదాన్ని విధాన ఎంపిక కాకుండా పెట్టుబడిదారీ విధానం యొక్క వ్యవస్థాగత ఫలితంగా చిత్రీకరించాడు. ఈ దృక్పథం ఆసియా, ఆఫ్రికా, మరియు లాటిన్ అమెరికాలో 20వ శతాబ్దపు విప్లవాత్మక ఉద్యమాలను ప్రేరేపించింది.

ఆర్థిక పెట్టుబడిపై లెనిన్ దృష్టి దీర్ఘదృష్టితో కూడినది. బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు ఆర్థిక శక్తికి కేంద్రంగా మారాయని, వలస దేశాలకు పెట్టుబడి ఎగుమతిని సులభతరం చేస్తున్నాయని ఆయన ఖచ్చితంగా వివరించాడు. ఏకాధిపత్యాలపై ఆయన విశ్లేషణ బహుళజాతి కార్పొరేషన్ల ఆవిర్భావాన్ని ముందస్తుగా సూచించింది, ఇవి ప్రపంచ మార్కెట్లలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అదనంగా, మార్కెట్లు మరియు వనరుల కోసం పోటీ వలన సామ్రాజ్యవాద యుద్ధాలు జరుగుతాయని లెనిన్ అంచనా, మొదటి ప్రపంచ యుద్ధం మరియు తదనంతర ఘర్షణలలో ధృవీకరించబడింది.

**విమర్శనాత్మక విశ్లేషణ, పరిమితులు:**

అయినప్పటికీ, "ఇంపీరియలిజం" రచనలో గుర్తించదగిన లోపాలు ఉన్నాయి. మార్క్సిస్ట్ నిశ్చితవాదంపై లెనిన్ ఆధారపడటం రచన యొక్క విశ్లేషణాత్మక సౌలభ్యాన్ని పరిమితం చేస్తుంది. ఆయన పెట్టుబడిదారీ విధానం అనివార్యంగా కుప్పకూలుతుందని, సామ్రాజ్యవాదాన్ని దాని చివరి దశగా చిత్రీకరిస్తూ, ప్రత్యామ్నాయ దిశలను పరిగణనలోకి తీసుకోలేదు. "ఎన్సైక్లోపీడియా బ్రిటానికా" ప్రకారం, లెనిన్ ఉపయోగించిన ఆర్థిక డేటా, నిర్దిష్ట యూరోపియన్ సందర్భాల నుండి తీసుకోబడినది, సార్వత్రికంగా వర్తించకపోవచ్చు. బ్రిటిష్ మరియు జర్మన్ సామ్రాజ్యవాదంపై దృష్టి సారించడం వంటి ఆయన ఎంపిక చేసిన సాక్ష్యాలు, యునైటెడ్ స్టేట్స్ వంటి ఇతర పెట్టుబడిదారీ వ్యవస్థలలోని వైవిధ్యాలను విస్మరిస్తాయి, ఇవి సామ్రాజ్యవాదాన్ని విభిన్నంగా అనుసరించాయి.


సామ్రాజ్యవాదాన్ని పూర్తిగా ఆర్థిక కోణంలో చిత్రీకరించడం ద్వారా, లెనిన్ సాంస్కృతిక, రాజకీయ, మరియు భావజాల కారకాలను విస్మరించాడు. ఉదాహరణకు, "ఎన్సైక్లోపీడియా బ్రిటానికా" ప్రకారం, వలస విస్తరణ తరచూ వ్యూహాత్మక ఆందోళనలు లేదా జాతీయ గర్వం నుండి ఉద్భవించింది, కేవలం ఆర్థిక ఉద్దేశాల నుండి కాదు. హాబ్సన్ ప్రతిపాదించిన సంస్కరణాత్మక పరిష్కారాలను లెనిన్ తిరస్కరించడం, ఆయన విప్లవాత్మక పక్షపాతాన్ని ప్రతిబింబిస్తుంది, నియంత్రణ లేదా సంక్షేమ విధానాల ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థల అనుకూలతను తక్కువగా అంచనా వేసింది.

అంతేకాక, వలస దేశాలలో సామ్రాజ్యవాదం కార్మిక విప్లవాలకు దారితీస్తుందని లెనిన్ అంచనా కేవలం భాగశాతంగా మాత్రమే నెరవేరింది. వలస-వ్యతిరేక ఉద్యమాలు వృద్ధి చెందినప్పటికీ, అనేక దేశాలు సోషలిస్ట్ కాకుండా జాతీయవాద ఆధారాలను స్వీకరించాయి, లెనిన్ యొక్క సార్వత్రిక వాదనలను సవాలు చేశాయి. జాతీయవాదాన్ని ఒక శక్తిగా తక్కువగా అంచనా వేయడం కూడా ఆయన ప్రపంచ రాజకీయ డైనమిక్స్ విశ్లేషణను బలహీనపరిచింది.

**సమకాలీన ప్రాసంగికత:**

లెనిన్ యొక్క "ఇంపీరియలిజం" ప్రపంచ ఆర్థిక అసమానతలను విశ్లేషించడంలో ఇప్పటికీ ప్రాసంగికంగా ఉంది. బహుళజాతి కార్పొరేషన్లు మరియు ఆర్థిక ఆధిపత్యంతో కూడిన ఆధునిక ప్రపంచీకరణ, లెనిన్ వివరించిన ఏకాధిపత్య పెట్టుబడిదారీ విధానాన్ని ప్రతిధ్వనిస్తుంది. అయినప్పటికీ, వలసానంతర ఆర్థిక నిర్మాణాలు లేదా చైనా వంటి పాశ్చాత్యేతర శక్తుల ఆవిర్భావం, రాష్ట్ర-నడిపిన పెట్టుబడిదారీ విధానాన్ని సామ్రాజ్యవాద లక్షణాలతో కలపడాన్ని వివరించడంలో ఆయన ఆధారం పరిమితంగా ఉంది. ఎన్సైక్లోపీడియా బ్రిటానికా ప్రకారం, లెనిన్ రచన వలస-వ్యతిరేక ఉద్యమాలను ప్రేరేపించినప్పటికీ, దాని కఠినమైన మార్క్సిస్ట్ దృక్పథం ఆధునిక సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలకు వర్తించడంలో పరిమితులను కలిగి ఉంది.

చివరిగా... లెనిన్ యొక్క "ఇంపీరియలిజం: ది హైయెస్ట్ స్టేజ్ ఆఫ్ క్యాపిటలిజం" ప్రపంచ పెట్టుబడిదారీ విధానం యొక్క దోపిడీ డైనమిక్స్పై శక్తివంతమైన విమర్శ, సామ్రాజ్యవాదం యొక్క ఆర్థిక మూలాలను అర్థం చేసుకోవడానికి ఒక పునాది గ్రంథంగా ఉంది. దాని బలాలు చారిత్రక ఆధారంలో, సిద్ధాంతాత్మక నవీనతలో, మరియు విప్లవాత్మక ఉద్యమాలపై దాని ప్రభావంలో ఉన్నాయి. అయితే, దాని కట్టుదిట్టమైన మార్క్సిస్ట్ దృక్పథం, ఎంపిక చేసిన సాక్ష్యాలు, మరియు ఆర్థికేతర కారకాలను విస్మరించడం విమర్శకు గురిచేస్తాయి. ఎన్సైక్లోపీడియా బ్రిటానికా ఆధారంగా లెనిన్ ఆలోచనలను విమర్శనాత్మక దృక్పథంతో పరిశీలించడం ద్వారా, దాని చారిత్రక ప్రాముఖ్యతను అభినందిస్తూనే, ఆధునిక ప్రపంచ వ్యవస్థల సంక్లిష్టతలను వివరించడంలో దాని పరిమితులను గుర్తించవచ్చు.



**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇబ్బందులు రావొద్దు

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి) :** బాన్సువాడ నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులపై ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్బంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు, పట్టణ వార్డు ఇంచార్జీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఆయన గురువారం హైదరాబాద్ నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన నివాసం నుండి బాన్సువాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు ,అధికారులు, ప్రజాప్రతినిధులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై అయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్ లో పోచారం మాట్లాడుతూ బాన్సువాడ పట్టణ కేంద్రంలో మొదటి విడతగా 260 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వార్డుల వారిగా ఏ వార్డుకి ఎన్ని అనేది ఇంచార్జ్ లు అయిన మీకు అన్ని తెలుసని, వార్డు ఇన్చార్జి సభ్యులు ప్రతి ఒక్కరూ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రోత్సహించాలన్నారు. ఇల్లు నిర్మాణం కోసం అవసరమయ్యే ఇసుక రాష్ట్రంలోనే మన నియోజకవర్గంలో అతి తక్కువ ధరలో అందుబాటులో ఉండేలా ఏర్పాటుచేశామన్నారు. నియోజవర్గంలోని బీర్కూర్, కిష్టాపూర్, చించోలి, దామరంచ గ్రామాలలోని నాలుగు క్వారీల నుండి ఇసుక అందుబాటులో ఉందని, ఒక ఇల్లు నిర్మాణానికి సుమారుగా 20 ట్రాక్టర్ల ఇసుక అవసరమవుతుందని అంచనా వేశామని, అందుకు సరిపడా 20 ట్రాక్టర్ల ఇసుకను వారి సొంత స్థలంలో డంపు అయ్యేలా చూడాలన్నారు. లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం స్లాబ్ వరకు పూర్తవుతే నాలుగు లక్షల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్లో జమవుతుందని వారికి అవగాహన కల్పించాలని, బెస్మిట్ లెవెల్ వరకు ఒక లక్ష, స్లాబ్ లెవెల్ వరకు ఒక లక్ష, స్లాబ్ వేశాక రెండు లక్షలు ఇంటి నిర్మాణం పూర్తి అయితే మిగతా లక్ష మొత్తం 5 లక్షలు విడతల వారిగా చెల్లించడం జరుగుతుందన్నారు. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేవారు లెవెల్ 1 కేటగిరీ కిందికి వస్తారు, స్థలం లేని వారు లెవెల్ 2 కేటగిరి కిందికి వస్తారని, వార్డు ఇంచార్జి సభ్యులు వార్డులలో తిరుగుతున్నప్పుడు ఇళ్లు నిర్మించుకోవడానికి స్థలం లేని వారు మీ దగ్గరికి వచ్చి ఇల్లు కావాలని అడుగుతే వారి పూర్తి వివరాలు తీసుకొని వారికి తనకు, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వాళ్లకు చెప్పి వారి పూర్తి వివరాలు నాకు తెలియచేయాలన్నారు. ఇది వరకు బాన్సువాడలో 2500 ఇల్లు (2%దీఎఖ%) నిర్మించి ఇచ్చామని, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా స్థలం ఉన్న వారికి 260 ఇల్లు మంజూరు అయ్యాయని, స్థలం లేని లెవెల్ 2 కేటగిరి వారి వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. తాను రెండు మూడు రోజులలో బాన్సువాడకి వస్తానని, మీ పనితీరును పర్యవేక్షిస్తానని, మరోసారి ప్రతి ఒక్క వార్డు ఇంచార్జి విధిగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించాలని తెలియచేశారు.

# నాణ్యతలో రాజీపడకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలి

- ఛీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి



**హైదరాబాద్ సిటీ, జూన్ 12 (జనంసాక్షి) :** నాణ్యతలో రాజీ పడకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చార్మినార్ జోన్ లోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ తనిఖీలో శాస్త్రిపురం ఆర్ఓబి, ఫలక్ నూమా ఆర్ఓబి, నల్గొండ ఎక్స్ రోడ్ నుండి ఓవైసీ ఫ్లైఓవర్, అజీమ్ హోటల్ రోడ్డు, గుర్రం చెరువు డ్రెయిన్ పనులను పరిశీలించారు. ప్రగతి గుర్తించబడినప్పటికీ, కొన్ని ప్రదేశాలలో స్థల పరిమితులు, సామగ్రి సరఫరా సమస్యలు, సమన్వయ సవాళ్ల కారణంగా జాప్యం సంభవించిందని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పర్యవేక్షణను నిశితంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా సకాలంలో పూర్తి చేయాలని చీఫ్ ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ



**కుత్బుల్లాపూర్, జూన్ 12 (జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధి నిరంతర ప్రక్రియని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 22వ వార్డుకు చెందిన డ్రీమ్ వ్యాలీ, ఇందిరమ్మ కాలనీ వాసులు ఎమ్మెల్యే ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన కోసం వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిసి రోడ్డు, డ్రీమ్ వ్యాలీ నుండి ఔటర్ రింగ్ రోడ్డు కు లింకు రోడ్డు, ఇందిరమ్మ కాలనీలో మంచినీటి స్టోరేజ్ కోసం వాటర్ ట్యాంక్ తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల నాయకులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**కేశంపేట్, జూన్ 12 (జనం సాక్షి) :** రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఆజాం అలీ అన్నారు. మండల పరిధిలోని వేముల నర్వ, నిర్దవెల్లి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. నిర్దవెల్లి లో 20, వేముల నర్వలో 17 దరఖాస్తులు వచ్చినట్టు తహశీల్దార్ తెలిపారు. త్వరలో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- జడ్పీహెచ్ఎస్ దండుమైలారం పాఠశాలలో దుస్తులు పుస్తకాలు పంపిణీ



**ఇబ్రహీంపట్నం, జూన్ 12 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో పునః ప్రారంభం అయిన సందర్భంగా, బడిబాట కార్యక్రమం లో భాగంగా స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం బడులను బలోపేతం చేయడం కోసం అనేక సౌకర్యాలను వస్తుందని వాటిని విద్యార్థులు వినియోగించుకొని బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత రంగాలను అవరోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడ బాగా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలను ఆప్యాయతతో పలకరిస్తూ, వారిని ఉన్నత ఉత్తమ పౌరులుగా తయారు చేసి మరియు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లు చిలుక మధుసూదన్ రెడ్డి, గురునాధ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, ఇంచార్జ్ ఎంపీడీవో జంగయ్య, ఎంఈఓ హీర్యా నాయక్, ఎంఎన్ఓ శ్రీనివాస్, తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రామకృష్ణ, వెంకటేష్, వెంకట రమణ, లింగామయ్య, తిరుమలేష్, శ్రీదేవి, నివేదిత, సులోచన, అనిత, పుణ్యవతి, రామేశ్వరి, విజయ, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్
- శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో యూనిఫార్మ్స్ నోట్ బుక్స్ పంపిణీ



**రాజేంద్రనగర్, జూన్ 12 (జనం సాక్షి) :** విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు గురువారం పాఠశాలల పునః ప్రారంభంతో బడిబాట కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివరాంపల్లి లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల, నోట్ బుక్స్, యూనిఫాం లను ఎంఈఓ శంకర్ రాథోడ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, 2 జతల యూనిఫాం లను, మధ్యాహ్న భోజనం అందిస్తున్నది అని వీటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని తెలిపారు. శివరాంపల్లి పాఠశాలలో చదివిన చాలా మంది విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత మైన స్థానాలలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న అన్ని పథకాలు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, స్థానిక నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర్,ఇంద్ర పాల్ రెడ్డి, కీర్తి రామకృష్ణ, ఉపాధ్యాయులు, సుదర్శన్, వెంకటయ్య,జనార్దన్ చారి, సరళమ్మ, రూపాదేవి, ఉదయ లక్ష్మి,సుధాకర్, అంజయ్య, నర్సింహా చారి, రాజమహేందర్ రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం

- దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి



**కీసర, జూన్ 12 (జనం సాక్షి) :** పేదలకు సొంతింటి కల నెరవేర్చటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి అన్నారు. గురువారం రోజున దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ళ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిదులుగా పాల్గొన్న కమిషనర్ నాగమణి మాట్లాడుతూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం జరుగుతుందని దానికోసం మన సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశాలు కష్టపడుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కీసర మండల అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్క నర్సింగ రావు, శివలింగాల శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మహిళ నేతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వకపోతే నష్టం తథ్యం

- ప్రభుత్వాన్ని హెచ్చరించిన గుండ్ల జంగం గౌడ్



**ఇబ్రహీంపట్నం, జూన్ 12 (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా గళమెత్తిన జి ఎం జి ఫౌండేషన్ చైర్మన్ గుండ్ల జంగం గౌడ్, ఈసారి అయినా మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. గత రెండు విడతల మంత్రివర్గ విస్తరణల్లోనూ న్యాయం జరగకపోవడం బాధాకరమని పేర్కొంటూ, మూడో విడతలోనైనా రంగారెడ్డి జిల్లాకు మంత్రిపదవి ఇవ్వకపోతే అది జిల్లాకు తీవ్ర నష్టం అని హెచ్చరించారు. "రంగారెడ్డి జిల్లా రాష్ట్రానికి వెన్నెముకలా ఉంటోంది. అభివృద్ధి, పారిశ్రామికీకరణ, జనాభా పరంగా ఏ జిల్లా ముందున్నా రంగారెడ్డి ముందే. అయినా డిపెండెంట్ గా మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ఇది గుండ్ల జంగం గౌడ్ మాట కాదు. జిల్లాలోని కోటి మందికి మోగుతున్న మోగు గళం!" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా మాట్లాడుతూ "మల్రెడ్డి రంగారెడ్డి వంటి అభివృద్ధి, ప్రజాభిమాన నేతను మంత్రిగా ఎంపిక చేయడం వల్లే జిల్లా ప్రయోజనాలు రక్షించబడతాయి. లేకపోతే నియోజకవర్గాల అభివృద్ధి వాయిదా పడుతుంది. ప్రజలు దీన్ని సహించరు" అన్నారు. జిల్లా ప్రజల తరఫున గట్టిగా స్పందించిన గుండ్ల జంగం గౌడ్ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మూడో విడత మంత్రివర్గ విస్తరణలో మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రిపదవి లభిస్తుందా అన్నదాని మీద ఉత్కంఠ నెలకొంది.

# మచ్చబొల్లారం అభివృద్ధే లక్ష్యం



**అల్వాల్, జూన్ 12 (జనంసాక్షి) :** మచ్చబొల్లారం పరిధిలోని హరిజనబస్తీ, కుమ్మరబస్తీలలో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ రోడ్డుపనులు రూ.9 లక్షల ఖర్చుతో చేపట్టినట్లు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు. ఇకపై ఈ బస్తీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులు దూరమవుతాయన్నారు. అభివృద్ధి పనుల్లో సహకరించిన స్థానికులకూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తరువాత మచ్చబొల్లారం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త విద్యాసంవత్సరం ప్రారంభ దినానే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాములు అందజేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని కార్పొరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, దేవేందర్, కొండల్ రెడ్డి, విష్ణు, వీవీఆర్, వెంకటేష్ గౌడ్, రాము, సెల్వరాజ్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, జూన్ 12 (జనంసాక్షి) :** పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని విలియం మూన్ చౌరస్తాలో రూ.21 లక్షల వ్యయంతో ఆర్టీవో ఆఫీస్ నుండి రాయల్ కాంట వరకు, ఆదర్శ నగర్ పాతకుంటలో రూ.2 కోట్ల వ్యయంతో వినాయక కన్వెన్షన్ నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు నూతనంగా నిర్మించే సైడ్ డ్రైన్ నిర్మాణానికి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధే ప్రత్యేక లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో తాండూర్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్...
- దోమలోని బాలికల పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ....



**దోమ, జూన్ 12 (జనం సాక్షి) :** పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందని ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్ అన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ విద్యతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సదుపాయాలను కల్పిస్తుంది అన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బోధన, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంతో పాటు తదితర సదుపాయం కల్పిస్తూ అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అనుభవాగ్నిలైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తూ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సురేష్,సీసీ జంగయ్య, ఉపాధ్యాయులు రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాతుల చెరువు సుందరీకరణ

- కుమ్మరికుంటపై రహదారి విస్తరణకు
- ఉన్నతాధికారులతో మాట్లాడుతా..
- హయత్ నగర్ డివిజన్‌లో పర్యటించిన మధుయాష్కీ గౌడ్

**హయత్‌నగర్, జూన్ 12 (జనం సాక్షి) :** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ హయత్ నగర్ డివిజన్‌లో పర్యటించి పాత గ్రామంలోని పార్కును పరిశీలించారు. పీర్ల కొట్టం స్థలాన్ని పరిశీలించి, స్థానిక ముస్లిం సోదరుల కోరిక మేరకు వెంటనే రేకులతో షెడ్డు నిర్మిస్తామని వారు పేర్కొన్నారు. హయత్‌నగర్‌లోని కుమ్మరి కుంట, బాతుల చెరువు లను వారు పరిశీలించారు. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉంటుండడంతో వేసవికాలంలో బోర్లు కూడా పనిచేయడం లేదని పూడికతీత పనులు చేపట్టితే బాగుంటదని స్థానికులు వారికీ వివరించారు. చెరువుల్లో డ్రైనేజీని కలపడం, అడ్డగోలుగా చెత్త, చెదారాన్ని పడేయడం తో ఇబ్బందులు పడుతున్నామని పరిసర ప్రాంత ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ బాతుల చెరువు కట్టను సుందరీకరణ చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు అధికారులతో మాట్లాడుతానని వారు పేర్కొన్నారు. కుమ్మరి కుంట చెరువు కట్టపై రహదారిని విస్తరించి, అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతామని వారు వివరించారు. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు పూడికతీయుట విషయంలోనూ చర్చించనున్నట్లు వారు తెలిపారు. తాను చిన్నప్పుడు ఆడుకున్న సాహెబ్ నగర్ సమీపంలోని పంజాగుట్ట ప్రాంతాన్ని వారు సందర్శించారు. తన స్నేహితులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చిల్లా మౌలాలి ఆషూఖానాలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, కళ్లెం నరసింహారెడ్డి, పిడుగు సుభాష్, పిడుగు శ్రీనివాస్, నీరుడు సహదేవ్, ఆకిటి బాల్ రాజ్, శ్రీనివాస్, లింగం సందీప్, దాము మహేందర్ యాదవ్, సల్మాన్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు కృషి



**శివ్వంపేట, జూన్ 12 (జనంసాక్షి) :** క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నర్సాపూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నియామకమై, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు చేతుల మీదుగా కమల పూల్ సింగ్ నియామక పత్రం అందుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆమె నియామకమైన విషయం తెలుసుకున్న శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టి సేల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, నాయకులు రమేష్, భిక్యా తాండ అధ్యక్షుడు మాన్సింగ్ కమిటీ సభ్యులు గురువారం కమల పూలసింగ్ ను ఆమె నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## మొక్కలు పెంచి పచ్చదానం పరిశుభ్రంగా పాటించాలి



**చేర్యాల, జూన్ 12 (జనంసాక్షి) :** మొక్కలు పెంచి పచ్చదనం పరిశుభ్రంగా పాటించాలని చేర్యాల సీడీపీఓ రమాదేవి అన్నారు. చేర్యాల పట్టణంలోని 11వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ తతిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో గురువారం పిల్లల తల్లులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనం నిత్యం తినే ఆహార పదార్థాలలో ఆకుకూరలు, పండ్లు, ఐరన్ ఉన్నటువంటి బెల్లంతో చేసిన పదార్థాలు పాలు,గుడ్లు, బొప్పాయి, పండ్లు కచ్చితంగా ఉండాలని ప్రతి ఇంట్లో కరివేపాకు మునగాకు బొప్పాయి నిమ్మకాయ వంటి మొక్కలు నాటాలని తలలకు సూచించారు. 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి ఆటపాటలు విద్య అలవాటు చేయించడంతో పిల్లలకు క్రమశిక్షణ లభిస్తుందని అన్నారు. పిల్లలు ఎదుగుదలకు పౌష్టికాహారం తినిపించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్పర్ రాజమణి, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలపడమే మోడీ లక్ష్యం

- సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి

**వనపర్తి బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపడమే మోడీ లక్ష్యమని, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం బిజెపి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ అధ్యక్షతన చిట్యాల క్రాస్ రోడ్స్ లోని డిఎస్ కన్వెన్షన్ హాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన పై మండల కార్యశాల నిర్వహించారు.ఈ కార్యాశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మోడీ హయాంలో గత 11 ఏళ్లలో రాష్ట్రానికి పిఎన్ కిసాన్ సమ్మన్ నిధి పథకం ద్వారా 31 లక్షల రైతులకు ఏడాదికి 6వేల రూాలు 99 శాతం రైతులకు పెట్టుబడి సాయం, ముద్ర యోజనలో 76 లక్షల లోన్ ఖాతాల ద్వారా 72,000 కోట్ల నిధులు పీఎం జన్ధన్ యోజన కింద 1.27 కోట్ల ఖాతాల్లో 5,157 కోట్లు నిధులు ఉన్నాయని పీఎం స్వనిధి పథకం 4,26,257 లబ్ధిదారులకు 1226 కోట్లు పీఎం ఆవాస్ పట్టణ యోజన ద్వారా 2.4 లక్షల ఇల్లు నిర్మాణం ప్రారంభమై2.2 లక్షల నిర్మాణం పూర్తయ్యాయని 6150 కోట్ల ఆర్థిక సహాయం మంజూరై 3806 కోట్లు విడుదల విడుదలయ్యాయని, పీఎం గ్రామ సడక్ యోజన కింద 4948 కోట్ల నిధులతో 14,331 కి.మీ. రోడ్లు మంజూరై 12,800 కి.మీ. పూర్తయ్యాయని,383 వంతెనలు పూర్తయ్యాయని జాతీయ రహదారులు 2019 నుండి 2025 వరకు 19000 కోట్ల వ్యయంతో 1488 కి.మీ రోడ్డు నిర్మాణం అయిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అరకురగా జరిగిన అభివృద్ధి మోడీ గారి హయాంలో 100 రెట్ల వేగంతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 82,59,718 కార్డులు జారీ అయ్యాయని గత 30 రోజులలో 6268 కార్డులు ఇచ్చామని ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు 11, 84,203 ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించామని పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద అంత్యోదయ అన్న యోజన ద్వారా



5.67 లక్షల కుటుంబాలకు మొత్తంగా 1.9 కోట్ల మందికి లబ్ధి చేకూరిందని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పథకంలో 55 లక్షల క్రియాశీల కార్మికుల ద్వారా 2020 నుండి 63 లక్షల ఆస్తులు నిర్మించి 22 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని స్వచ్ఛభారత్ పథకం ద్వారా 6093 కమ్యూనిటీ సౌచాలయాలు సౌచాలయ సముదాయాలు 31 27 637 వ్యక్తిగత గృహ సంచాలయాలతో 892 గ్రామాలను బాలయ్య బహిరంగ మలవిసర్జన నిషేధ గ్రామాలుగా ప్రకటించబడ్డాయని గుర్తు చేశారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తొలి పసుపు బోర్డును 2023 లో తెలంగాణకు కేటాయించారని ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని తెలంగాణ రాష్ట్రంలో రైల్వే స్టేషన్ ఆధునికరణ సామర్థ్యం పెంపు సుస్థిర రవాణాకు 80000 కోట్లు కేటాయించి 42 వేల కోట్లు పూర్తిస్థాయి విద్యుదీకరణ కొత్త రైల్వే లైన్ నిర్మాణం స్టేషన్ల ఆధునీకరణ తో పాటు కొత్తగా 346 కిలోమీటర్లు రైలు మార్గాలు నిర్మితమయ్యాయని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్ వరంగల్ కరీంనగర్ స్టేషన్ల ను ప్రధాని వర్చువల్ గా ప్రారంభించారని, 39 మోడల్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణానికి 400 కోట్లు వెచ్చిస్తోందని సికింద్రాబాద్ స్టేషన్ 7220 కోట్లతో పునర్నిర్మించి ప్రారంభించారని త్వరలోనే నాంపల్లి కాచిగూడ రైల్వే స్టేషన్లను మోడల్ స్టేషన్లుగా ఆధునీకరించనున్నారని రాష్ట్రంలో 40 స్టేషన్ల ను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తూ దక్షిణ మధ్య రైల్వే జోన్ లో 119 స్టేషనులను పునర్నిర్మాణానికి ఎంపిక చేశారని, ఎంఎంటిఎస్ ఫేస్ టు పనులను 1100 కోట్లతో ప్రారంభించిందని తెలంగాణకు రైల్వే తయారీ యూనిట్ మంజూరు చేస్తూ 521 కోట్లతో కాజీపేటలో నిర్మించనున్నారని తెలియజేశారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం 11 ఏళ్లలో 2600 కి మీ జాతీయ రహదారులకు 1.25 లక్షల కోట్లు ఖర్చు చేసిందని మరో 2500 కి మీ విస్తరించాలని కేంద్రం భావిస్తుందని హైదరాబాద్ కి తలమానికంగా ఉన్న రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును 350 కి మీ పొడవుతో కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్లతో నిర్మించనుందని, 350 కి.మీ రీజనల్ రింగ్ రోడ్డు చుట్టూ ఔటర్ రింగ్ రైల్వే రోడ్డు కేంద్రం ప్రతిపాదించి దాదాపు 26 వేల కోట్ల వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టుకు ఫైనల్ లొకేషన్స్ సర్వే కోసం రైల్వే మంత్రిత్వ శాఖ 13.95 కోట్లు మంజూరు చేసిందని రాష్ట్రంలో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ వైద్య విద్య మరియు పరిశోధన సౌకర్యాలు అందించడానికి బీబీనగర్ లో ఎయిమ్స్ సంస్థాపించారని 638 కోట్ల వ్యయంతో రామగుండం ఎరువుల కార్పొరేషన్ లిమిటెడ్ 2170 కోట్ల అంచనా వ్యయంతో హసన్-చర్లపల్లి ఎల్పీజీ పైప్లైన్ ప్రాజెక్టు న నిర్మించారని రాబోయే నాలుగేళ్లలో నిర్మాణంలో ఉన్న మరియు నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పథకాలు పూర్తయితే తెలంగాణ రాష్ట్రం దేశంలో గుజరాత్ తర్వాత ఆర్థిక అభివృద్ధిలో పారిశ్రామిక రంగంలో రెండవ స్థానానిక చేరుకుంటుందని ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పాలనకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, చిన్న నరసింహ, శ్రీనివాస్ గౌడ్,పోతు శ్రీనివాసులు, లక్ష్మీకాంతరెడ్డి, చిన్న యాదవ్, సత్యనారాయణరావు, రాజేష్ కుమారి, అంజి, కుమారి అంజి, రాజేందర్, వెంకటేష్ నాయక్, సోమన్న రమేష్, యాదగిరి, అంజి, తిరుమలేష్ కుమార్, కరుణాకర్, మధుసూదన్ రెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వనమహోత్సవ కార్యక్రమంగా అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మనోహరబాద్ మండల పరిధిలోని ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డీఎఫ్ఓ జోజితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై



ఉందని తెలిపారు.జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగంగా కావాలని సూచించారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు ,ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి, మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి , మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి, తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రి, మనోహరాబాద్ ఎంపీ ఓ శ్రీనివాస్ రెడ్డి, మనోహరాబాద్ ఏపీవో ఆదినారాయణ, ఐటీసీ పరిశ్రమ యజమానులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత,పాఠశాలలో పాఠశాలల పున: ప్రారంభం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రార్ధన ఇచ్చి కోట్లాది రూపాలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, మెరుగైన విద్య అందిస్తుందని అన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉన్నదా స్థానాలకు ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని బాగా చదివి మంచి స్థానంలో ఉన్నప్పుడే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, తాము న్న ప్రాంత ప్రజలు సంతోష పడతారని అన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్, ఉపాధ్యాయుల జీతాలు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. సెలవు రోజుల్లోనే శుభకార్యాలు, ఇతర ప్రభుత్వ




పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు గురించి చుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని పేరెంట్స్ కు సూచించారు. బడిబాట కార్యక్రమంలో నూతన అడ్మిషన్లు బాగా పెరగాలన్నారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థినులతో కలిసి భోజనం చేసి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన వోల్వో బస్సు
- 18 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**మక్తల్, జూన్ 12 (జనంసాక్షి) :** మఖ్తల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని వోల్వో బస్సు ఢీకొట్టడంతో 18 మందికి తీవ్ర గాయాలైన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. 30 మంది ప్రయాణికులతో ఉన్న వోల్వో బస్సు లారీని ఢీకొనడంతో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్లేర్ పరిసర ప్రాంతాల్లో జరిగింది. శివమొగ్గ నుంచి దాదాపు 30 మంది హైదరాబాద్ కి వెళ్తున్న శ్రీ దుర్గాంబా ట్రావెల్స్ బస్సు వర్షం పడుతుండటంతో ప్రమాదవశాత్తు లారీని వెనుక



నుంచి ఢీకొట్టింది. బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడం తో దాదాపు 18 మందికి ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా డ్రైవర్ రెండు కాళ్ళు విరిగి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పలువురి ప్రయాణికుల పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న మక్తల్ పోలీసులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి

- శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిపోయేలా చేద్దాం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, జూన్ 12 (జనం సాక్షి) :** జడ్చర్ల నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా చేసుకుందామని వెల్లడించారు. కో ఆర్డినేషన్ కమిటి తేది నిర్ణయిస్తే మూడు రోజుల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తో పాటు మంత్రులను ఆహ్వానించే బాధ్యత తనదేనన్నారు. మూడు రోజుల సంబరాలు మునుపెన్నడు, ఎక్కడ జరగిని విదంగా చేసుకుందామని, అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. అయితే శీతాకాల విడిదికి హైదరాబాద్ వచ్చే రాష్ట్రపతిని ఆహ్వానించి అదే సమయంలో వేడుకలు జరుపుకుందామని కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు తెలియజేస్తున్నారని, అందుకోసం ముఖ్యంత్రి ద్వారా ప్రయత్నిద్దామన్నారు. త్వరలోనే కో ఆర్డినేషన్ కమిటిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్తానని ప్రకటించారు.



అయితే మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరుణను సైతం కలుసుకుని రాష్ట్రపతిని ఆహ్వానిద్దామన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని, శతాబ్ది ఉత్సవాల వేళ పాఠశాలను మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లామని హమీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా శతాబ్ది సంబరాలు ప్రారంభిస్తు ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు బి.రవిశంకర్, వి. కృష్ణ, రమణాచార్యులు, ఇబ్రహీం, వెంకటేశ్, పెద్ది బాలు, పరమటయ్య, శ్రీహరి, సంతోష్ చారి, బాబర్, నాయకులు బి. శివకుమార్, కె. లక్ష్మయ్య, యాదయ్య, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఎంఈఓ మంజులాదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**చిన్నశంకరంపేట, జూన్ 12 (జనం సాక్షి) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి అగ్రగామిగానిలిపేందుకు విశేష కృషి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గురువారం శంకరంపేట మండల కేంద్రంలో రాదేశామ్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 470 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు.ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని, మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యా, వైద్యం ప్రదాన



అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్‌లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ ఎక్స్ ఎంపీపీ అరుణ ప్రభాకర్ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు బస్‌డిపో,
# నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయాలి

- మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ఏటూరునాగారం, జూన్ 12(జనంసాక్షి) :** మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ లతో కలిసి నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్ డిపో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారంలో బస్ డిపో, 50 లక్షలతో మంగపేట మండలంలో చిన్న నూతన బస్టాండ్ నిర్మాణం, నూతన కలెక్టరేట్ వచ్చే వారి సౌకర్యార్థం ములుగు గట్టమ్మ ప్రాంతంలో బస్సు స్టాండ్ మంజూరు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు త్వరలోనే బస్సులు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే ఒక ప్రాంతం మారుమూల ప్రాంతంగా ఉంటుందని, ఏ ప్రాంతాలకైతే ప్రధాన వ్యవస్థ మెరుగుగా ఉంటుందో ఆ ప్రాంతాలు త్వరగా అభివృద్ధి చెందుతాయని, ములుగు ప్రాంతంలో నేషనల్ హైవే అందుబాటులోకి రావడం అదేవిధంగా మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ములుగు జిల్లా అతివేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రత్యేకంగా నేషనల్ హైవే కోసం 400 కోట్ల రూపాయలతో పసర సమీప నుంచి ఛత్తీస్ ఘడ్ బార్డర్ టేకులగూడెం వరకు మంజూరు అయి ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో నేషనల్ హైవే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రానికి సుమారు 30 - 40 కిలోమీటర్ల దూరంలో బస్సు డిపోలు ఉన్నాయని ఏటూరునాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా ములుగుతో పాటు ఏటూరునాగారం చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. మంజూరు అయిన బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం మేడారం జాతర వరకు సిద్ధం చేయాలని, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ఘనంగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా ప్రజల గుండెల్లో అధికారులు ప్రభుత్వం చేసిన మంచి పనులు చిరకాలం గుర్తు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, రీజినల్ మేనేజర్ వరంగల్ విజయ భాను, డిప్యూటీ ఆర్ఎంఓ భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్ అర్పిత, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

- జిల్లాలో అక్షరాస్యత పెరగాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి జిల్లాలో అక్షరాశ్యత పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షీ షా అన్నారు. గురువారం ఆయన జిల్లాలోని బేల మండలం దహేగాం, సాత్నాల మండలం మాంగుర్ల గ్రామాలలో పర్యటించి బడిబాటను పరిశీలించి అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి కోట్ల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, మెరుగైన విద్య అందిస్తుందని అన్నారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉందని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అందుకు ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని బాగా చదివి వారివారి గోల్ ను నిజం చేసుకోవాలని, విద్యార్థులు ప్రతీ రోజూ బడికి రావాలని, అత్యవసరం అయితేనే తప్పా సెలవు పెట్టుకోవాలని లేకుంటే చదువులో వెనుక పడతారని అన్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు గురించి చుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని పేరెంట్స్ కు సూచించారు. బడిబాట కార్యక్రమంలో నూతన అడ్మిషన్లు బాగా పెరగాలని సూచించారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి



**నేరడిగొండ, జూన్ 12 (జనం సాక్షి) :** చివరి సంవత్సరం అడ్మిషన్ల కంటే ఈ సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెంచాల్సిన అవసరం ఎంతైనా ప్రతి అధ్యాపకులపై ఉందని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యాలయ స్పెషల్ ఆఫీసర్ ఎల్ భీమ్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ సందర్శించారు. బోధన తరగతి గదులను తిరిగి విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పరిశీలించారు. విద్యార్థుల పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అడ్మిషన్లు గత యేడాది కంటే 30%శాతం హాజరు మెరుగుపరచాలని, 90రోజుల ప్రణాళికను తయారు చేసుకొని విద్యార్థులకు బోధించాలని అధ్యాపకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ గణేష్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్ షబానా తరాన్నమ్ అధ్యాపకులు సుభాష్ ప్రవీణ్ అధ్యాపక బృందం ఉన్నారు.

## పుష్పగుచ్చాలతో విద్యార్థినులకు స్వాగతం



**ఖానాపూర్ జూన్ 12 (జనం సాక్షి) :** విద్యా సంవత్సరం ఆరంభం కానున్న నేపథ్యంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సిబ్బంది విద్యార్థులను పుష్పగుచ్చాలతో స్వాగతించారు. గురువారం పాఠశాల పునః ప్రారంభాన్ని పురస్కరించుకొని పాఠశాల సిబ్బంది వినూత్నంగా విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్రభుత్వ విద్య నాణ్యతతో కూడుకున్నదని నిష్ణాతులైన బోధకులచే బోధించబడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నాణ్యమైన మధ్యాహ్న భోజనం కూడా అందజేస్తుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేని ఫ్లెక్సీల తొలగింపు

**ఖానాపూర్ జూన్ 12 (జనం సాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా బిగించిన ఫ్లెక్సీలను మునిసిపాలిటీ సిబ్బంది తొలగించారు. గురువారం పట్టణంలోని ప్రధాన దారి పొడవునా స్తంభాలకు వేలాడదీసిన ఫ్లెక్సీలతో పాటు రోడ్డు పక్కన బిగించిన ఫ్లెక్సీలను సైతం తొలగించారు. ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలను బిగించినట్లయితే వాటిని తొలగించడంతోపాటు బిగించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బంది తెలిపారు.




## మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలి

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్




**భూపాలపల్లి, జూన్ 13 (జనం సాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ.. గత మూడు నెలల కాలం నుండి సింగరేణిలో మెడికల్ బోర్డు పెట్టడం లేదని సింగరేణి కార్మికులు ఆందోళనకు గురి అవుతున్నారు, గతంలో మెడికల్ బోర్డులో జరిగిన కుంభకోణం దోపిడి విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మెడికల్ బోర్డు పెట్టడం లేదన్న ఆలోచనలు కంపెనీ ఉంది. ఇట్టి విషయంలో సింగరేణిలో గుర్తింపు ప్రాతినిత్య సంఘాలు మాట్లాడకపోవడంలో అంతరాయం ఏంటి సింగరేణిలో 2017 నుండి 2025 వరకు సింగరేణిలో దాదాపుగా 17000 వెయిల మంది మెడికల్ ఇన్విటేషన్ అయిలు గత ఎనిమిది సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ఉద్యోగ నియమకాలలో సింగరేణిలో అతిపెద్ద కుంభకోణం జరిగింది ఈ కుంభకోణంలో గత ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకులు సింగరేణిలో కొన్ని కార్మిక సంఘాల నాయకులు, అధికారుల పాత్ర కూడా ఈ కుంభకోణంలో ఉంది కాబట్టి ఈ కుంభకోణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై పూర్తిస్థాయిలో సిబి సిఐడితో దర్యాప్తు చేసి దోషులకు కఠినమైన శిక్ష విధించాలని, అదేవిధంగా సింగరేణిలో గతంలో లాగా అన్ని డివిజన్లో మెడికల్ బోర్డు పెట్టాలని గత మూడు నెలల కాలం నుండి ఎదురుచూస్తున్న కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డు పెట్టలని , గత పది సంవత్సరాల కాలం నుండి మారు పేర్లు మరియు విజిలెన్స్ 'సమస్యలతో సతమత మవుతున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్ ,కాసర్ల ప్రసాదరెడ్డి, నామాల శ్రీనివాస్ రాళ్ల బండి బాపు, జయశంకర్, ఎండి సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, జూన్ 12 (జనం సాక్షి):** ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లాలోని ఖిలా వరంగల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి హాజరైనారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. గురువారం పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న వేళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలలో చేర్పించాలని, బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని, వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించిన కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ



**చెన్నారావుపేట, జూన్ 12 (జనం సాక్షి):** బడీడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ అన్నారు. మండలంలోని పలు పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మండల విద్యా వనరుల కేంద్రం, ఎస్సి కాలనీ, నాయక్ పోడు కాలని, చెన్నా రావుపేట, పాపయ్యపేట, జల్లి హైస్కూల్ పాపయ్యపేట, చెన్నారావుపేట పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఎంఆర్సి కార్యాలయంలోని పాఠ్య పుస్తకాలను పలు రికార్డ్స్ ను పరిశీలించారు. ఇన్వర్డ్ రిజిస్టర్, ఔట్ వార్డ్ రిజిస్టర్, బుక్స్ ఇష్యూ రిజిస్టర్ లు వుండాలని తెలిపారు. హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చాపురం. బడిబాట కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. బడిబాట షెడ్యూల్ ను ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనంను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంను వడ్డించాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ పాఠాలు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రాం ద్వారా డిజిటల్ పాఠాలు నేర్పించాలని పెరెంట్ టీచర్ మీటింగ్ సమావేశాలను తప్పకుండా నిర్వహించాలని అలాగే తల్లితండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మినిట్స్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ప్రధానోపాధ్యాయులు విధిగా అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ, ప్రధానోపాధ్యాయులు మానుపటి పాపమ్మ, బోయినపెల్లి ప్రభాకర రావు, ఈదునూరి రవీందర్ రెడ్డి, నాగోతు శౌరీలు, బొమ్మెర సతీష్, పత్తి నరసింహ రెడ్డి ఉపాధ్యాయులు వేముల కిషోర్, పోలెపల్లి రవి, రజినీ, ఉమాదేవి, అనుపమ, శ్రీనివాస రెడ్డి, కౌసర్, మంజుల, బండారి భిక్షపతి, కృష్ణమూర్తి, పుల్లూరి జగన్ మోహన్, వేంకటేశ్వర రావు, సరిత, భిక్షపతి, ఇల్ల సూరయ్య, పూదోట అనిల్, రాజు , మాధవి, సుష్మ, పద్మ, కుమారస్వామి, శాంత మేరి, ఎంఆర్సి సిబ్బంది అశోక్, సీఆర్పిలు సంపత్, బాలు స్వామి, పాఠశాలల ఆఫీసు సిబ్బంది క్రాంతి, రాజశేఖర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా చేపట్టాలి

- బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ



**బెల్లంపల్లి, జూన్ 12, (జనంసాక్షి) :** ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలని బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ ఆదేశించారు. గురువారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఒక గ్రామంలో రెండు మూడు బూత్ లు ఉన్నట్లయితే కుటుంబ సభ్యుల పేర్లు అందరివి ఒకే బూత్ లో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల పేర్లు వేరే బూత్ లలో ఉంటే ఆయా బూత్ లెవల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా పకడ్బందీగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఓటరు జాబితాలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. ఈసమావేశంలో తహసీల్దార్ మహేంద్రనాద్, ఎంపీడీఓ దేవేందర్ రెడ్డి, ఎస్సై ప్రసాద్, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలి

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఫర్టిలైజర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 12 ( జనం సాక్షి ) :** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని మాజీ ఉపముఖ్యమంత్రి,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాలలో గురువారం బికెఎస్ అగ్రిమాల్ ప్రయివేట్ లిమిటెడ్ నూతన ఫర్టిలైజర్ షాప్ ప్రారంభోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షాప్ యజమానితో రిబ్బన్ కట్ చేయించి ఫర్టిలైజర్షాప్‌ను ప్రారంభించారు. అనంతరం పలువురు రైతులకు విత్తనాలను అమ్మారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని షాప్ యజమానికి సూచించారు. గ్రామంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో షాప్ యజమానులు బత్తిని రాజు, బెల్లం శివుడు, కాంగ్రెస్ పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ కుమార్, నాయకులు మామిడాల లింగారెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, తాళ్లపల్లి సమ్మయ్య, తాళ్లపెల్లి సంపత్, పోలెపల్లి రంజిత్ రెడ్డి, తాళ్ల పెల్లి బాబు, పుల్ల రవి, గజ్జెల దామోదర్, బత్తిని తిరుపతి,బెల్లం కుమార్, యాదగిరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## మూతపడ్డ పాఠశాల తిరిగి ప్రారంభం

- కలెక్టర్ ఆదేశాలతో టీచర్ కేటాయింపు
- ప్రారంభించిన ఎంఈఓ ప్రభాకర్



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జీరో జూన్ 12 (జనం సాక్షి) :** సంవత్సర కాలంగా మూతపడ్డ పాఠశాల తిరిగి తెరుచుకుంది. వివరాలలోకి వెళ్తే కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని వల్ల కొండ ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాధికారి వి.ప్రభాకర్ ప్రారంభించారు. గత సంవత్సరం అక్కడ ఉపాధ్యా యులుగా విధులు నిర్వహించిన రామచందర్ సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో, గ్రామస్తులు అతని వ్యవహార శైలిపై విసుగు చెంది వాళ్ల పిల్లలను సమీప గ్రామమైన నామ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు పంపించారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైనచోట ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నత అధికారులు, కలెక్టర్ ల నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ ఇక్కడికి ఉపాధ్యాయున్ని కేటాయించారు. దీంతో గ్రామస్తుల ను , వారి పిల్లలు పాఠశాలకు పిలిపించి ఇకమీదట విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యభ్యాసం కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎటుకూరి శ్రీనివాసరావు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**నేరడిగొండ, జూన్ 12 (జనంసాక్షి) :** కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం వచ్చింది, పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు వేల గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దేనని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ లు అందజేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టిలో తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలలు అంటే భయపడే రోజులు వెళ్లిపోయాయని కేసీఆర్ ముఖ్యమంత్రి హయాంలో ప్రభుత్వ విద్య కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్ మండల కన్వీనర్ శివారెడ్డి వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి మండల విద్యాధికారి భూమారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి ప్రతాప్ పాండు తదితరులు ఉన్నారు.

## భవిత కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**గుర్రంపోడు, జూన్ 12 (జనంసాక్షి) :** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న భవిత కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని పరిశీలించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు మౌలిక సదుపాయాలైన ర్యాంప్, టాయిలెట్స్, రైలింగ్, తాగునీరు వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని,అంతేకాక వారికి తగ్గట్టుగా కృత్యాధార పద్ధతిలో బోధన ఉండేలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అనంతరం కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి వసతులపై ఆరా తీశారు. పోచంపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మంజుల, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్వో. విజయ శ్రీ, ఆర్ఐ నజీర్ కార్యదర్శి నాగరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జేసీ విద్యార్థికి రెండు గోల్డ్ మెడల్స్

**ఖమ్మంటౌన్, జూన్ 12 (జనం సాక్షి) :** కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ర్యాంకులలో ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థినినీసాయి వీర సుప్రియ రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యార్థి నిని అభినందించారు. సదరు విద్యార్థిని యూనివర్శిటీ రెండవ ర్యాంక్ సాధించి మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా జూలై 7న జరిగే స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా బంగారుపతకాన్ని అందుకోనున్నట్లు పేర్కొన్నారు. అలాగేతమ కళాశాల ఇప్పటి వరకు 20 ర్యాంకులు సాధించినట్లు ఆయన వివరించారు అంతేకాకుండా తమ కళాశాల మిగతా కళాశాలలు సాధించలేని బహుళజాతి కంపెనీలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు సాధించినట్లు తెలిపారు.తమ కళాశాలలో విద్య తోపాటు విద్యార్థి ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ విద్యార్థులు బీకాం తో పాటు బీఎస్సీ నుంచి కూడా యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఇది ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, ఇన్చార్జి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## భూ వివాదాల నివారణకు రీ సర్వే

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 12 (జనం సాక్షి) :** భూములపై స్పష్టత, భూ వివాదాల నివారణ, భూ పౌర సేవల మెరుగుదల సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రీసర్వే ప్రాజెక్టును ప్రారంభించిందని కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద కొన్ని గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా వట్పల్లి మండలం సహహేదానగర్ గ్రామంలో నిర్వహించిన డిజిటల్ సర్వేనుజిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రములో రీసర్వే క్రింద ఐదు గ్రామాలలో రీసర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని సహహేదానగర్ గ్రామంలో రీసర్వే కార్యక్రమం మొదలైనట్లు తెలిపారు. ఈ గ్రామానికి గ్రామపటం (విలేజ్ మ్యాప్) లేకపోవడం వల్ల గ్రామంలోని అన్ని భూములను పూర్తి స్థాయిలో మళ్లీ సర్వే చేయడం జరుగుతుందన్నారు. మొత్తం సర్వే నంబర్ల పరిధిలో 593.24 ఎకరాల విస్తీర్ణం రీసర్వే చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి సర్వేయర్ ఐనేష్, ఆర్డీవో పాండు, సర్వేయర్లు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 12 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫారంలు, పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. దాతల సహకారంతో పాఠశాలలో రంగులు వేయించడం పూర్తి చేయడం జరిగిందని, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ప్రముఖ శాస్త్రవేత్త ఎల్లారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, మండల విద్యాధికారి యోసేఫ్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర్ రావు ,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఇదే గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యార్థులకు ఉచిత యూనిఫారం, పాఠ్య పుస్తకాలు మరియు నోటు పుస్తకాలు అందజేశారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

- ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ
- పువ్వాడ నగర్‌లో మండల ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**రఘునాథపాలెం, జూన్ 12 (జనంసాక్షి) :** ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం రఘునాధపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు పిల్లలు సాయంత్రం పూట కొంత సమయం చదువుకోవాలని, కొంత సమయం ఆడుకోవాలని అన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. బాల్యంలో చదువు, ఆటలు, ఆరోగ్యం చాలా కీలకమని అన్నారు. ఇంటి భోజనంతో మంచి ఆరోగ్యం వస్తుందని, బయటి ఫుడ్ తినవద్దని అన్నారు. పిల్లలు తమ లక్ష్యాలను ఒక పుస్తకంలో రాసుకొని ప్రతి రోజూ గుర్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవులు అనంతరం సంతోషంగా పండుగ వాతావరణంలో



పాఠశాలలను ప్రారంభించుకోవడం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ప్రతి వర్గానికి చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభిస్తున్నామని, పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పిల్లవాడిలో మంచి టాలెంట్ ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా పకడ్బందీగా కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో ఏఐ టూల్స్ వినియోగించుకొని నాణ్యమైన ఆంగ్ల విద్య అందిస్తున్నామని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గతంలో వైరా మండలం నారపనేనిపల్లిలో ఒకే విద్యార్థిని ఉన్న పాఠశాలలో 20 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని, అక్కడ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని అన్నారు. ఉపాధ్యాయులు చాలా నిబద్ధతతో పని చేస్తున్నారని, సమన్వయం చేసుకుంటూ పక్కాగా విద్యార్థులకు బోధన అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంట గది, పిల్లల రూంను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాల క్రింద అంగన్వాడీ పని చేయాలని, పిల్లలకు ఆట వస్తువులతో చిన్న, చిన్న పాఠాలు సిలబస్ ప్రకారం బోధించాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని, పిల్లలకు రెగ్యులర్‌గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి. పురంధర్, రఘునాధపాలెం మండల తహసిల్దారు ఎస్. శ్వేత, ఎంపిడిఓ అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి వై. రాంబాబు, ఐసిడిఎస్. సూపర్వైజర్ జి. వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్ జి. విజయ కుమారి, అంగన్వాడి హెల్పర్ బి. శ్రావణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు ఖనిజ సంపదను దోచిపెట్టేందుకే ఆపరేషన్ కగార్

**వనపర్తి టౌన్, జూన్ 12 (జనంసాక్షి) :** దేశం అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు అడవుల నుంచి నక్సలైట్లు ఆదివాసీలను తరిమేసేందుకు బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ విమర్శించారు. గురువారం వనపర్తి సిపిఐ జిల్లాలో జిల్లా కార్యదర్శి కే విజయరాములు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పనిచేస్తుందా, ప్రజల కోసమా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనని బిజెపి దేశభక్తి గురించి మాట్లాడుతోందని, పోరాటంలో పాల్గొన్న వారు ఉంటే రుజువు చేయాలన్నారు. భారతదేశం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రిమోట్ కంట్రోల్ లో పనిచేస్తుందనిగతంలో ఎన్నడు ఈ పరిస్థితి లేదన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడాలని బిజెపి చెబుతోందని సతీసహగమనం వంటి దురాచారాలు దేశంలో కొనసాగాలా బిజెపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వానాకాలం మొదలైందని రాష్ట్రంలో రైతులకు విత్తనాలు ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తగినన్ని ఎరువులను రాష్ట్రానికి కేంద్రం ఇవ్వలేదని చెబుతున్నారని గుర్తు చేశారు. 35 శాతం



మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని వెంటనే మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాలు ఉన్న రైతుల వరకే వేశారని తక్కిన రైతులకు రైతు భరోసా సొమ్ము ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాస్ పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రజలు రైతుల సమస్యలపై పోరాటానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయ రాములు, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, అబ్రహం, సీఎన్ శెట్టి, రవీందర్, భాస్కర్, గోపాలకృష్ణ, కుతుబ్, శ్రీహరి, డంగు కురుమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి వందరోజుల ప్రణాళిక

- పట్టణంలో పర్యటించిన సిడిఎంఏ అధికారులు



**సదాశివపేట, జూన్ 12 (జనం సాక్షి) :** సుస్థిర పట్టణ అభివృద్ధి సాధనే లక్ష్యంగా అన్ని మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక అమలు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ నిర్ణయించిందని సిడిఎంఏ ఆఫీస్ అడిషనల్ డైరెక్టర్ రిషి శ్రీవత్సవ తెలిపారు. 100 రోజుల కార్యచరణ ప్రణాళికల్లో భాగంగా గురువారం సదాశివపేట పట్టణంలో డిఎంఏ ఆదేశాల మేరకు సిడిఎంఏ అడిషనల్ డైరెక్టర్ రిషి శ్రీ వస్తావా, రిటైర్డ్ కమిషనర్ ఇసాక్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ముందుగా పట్టణంలోని ఉభ చెరువు కట్టపై అమృత్ 2.0 లో భాగంగా మొక్కలు నాటి, గాంధీ చౌక్ వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్ ని తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలోని శాస్త్రి రోడ్లో వ్యాపారస్తుల దుకాణాల్లో ట్రేడ్ లైసెన్స్ ల తనిఖీ నిర్వహించి, అమృత్ 2.0 లో భాగంగా వాటర్ ట్యాంక్ కన్స్ట్రక్షలను పరిశీలించారు. అనంతరం ఎస్ హెచ్ జి మహిళలకు కోటి రూపాయలు చెక్కుని అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా సిడిఎంఏ అడిషనల్ డైరెక్టర్ రిషి శ్రీవత్సవ మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక ద్వారా పట్టణ స్థానిక సంస్థల్లో ఆదాయం పెంచుకోవడంతో పాటు అభివృద్ధిని కూడా పెంచాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ నిర్ణయించిందని అన్నారు. అందులో భాగంగానే రోడ్ల నిర్వహణ, నాలాల నిర్వహణ మెరుగుపరచాలని నిర్ణయించిందన్నారు. దీంతోపాటు పట్టణ కేంద్రాల్లో రోడ్ల నిర్మాణంతో పాటు జంక్షన్లో అభివృద్ధి గుర్తించి ఈ ప్రణాళికలో పూర్తి చేయనున్నామని తెలిపారు. పట్టణంలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ ఏఈ రాజేష్, మున్సిపల్ మేనేజరు ఉమేందర్ సింగ్, సానిటర్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పర్యావరణ అధికారి అశోక్, సి ఓ రమాదేవి, ఎస్ హెచ్ జి మహిళలు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య

- అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం
- ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ డా. బాలకిష్టారెడ్డి

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ల్ మరియు అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి హాజరయ్యారు. కళాశాల కు వచ్చిన అతిధిని ప్రిన్సిపాల్ లు మదన్ మోహన్,రాములు పూలబొకేతో స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో విద్యార్థుల అడ్మిషన్ల పరిస్థితి, మౌలిక వసతుల కొరత, బోధనా సౌకర్యాలు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఛైర్మన్ డాక్టర్ బాలకిష్టారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రాష్ట్రంలో తొలిసారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ తరహా సమీక్ష నిర్వహించడం జరిగిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో వివరించిన ప్రతి సమస్యను సంబంధిత యూనివర్సిటీల పరిధిలో లేదా అవసరమైతే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఆయన అధ్యాపకులతో ప్రత్యేకంగా సమావేశమై తరచూ ఎదురయ్యే బోధనా సంబంధిత సవాళ్లను, విద్యార్థుల సమస్యలను, కళాశాలలలో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి ఎదురయ్యే పరిపాలన సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాతిన బోర్డులు తొలగించడంతో సందర్శించిన రెవెన్యూ అధికారులు

**రాజేంద్రనగర్, జూన్ 12 (జనం సాక్షి) :** గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామ సర్వే నెంబర్ 261 ప్రభుత్వ స్థలం లో రెవెన్యూ అధికారులు పాతిన బోర్డులను కబ్జాదారులు తొలగించడంతోరెవెన్యూ అధికారులు మున్సిపల్ కమిషనర్ తో కలిసి సందర్శించారు.ఈ 261 సర్వే నెంబర్ లో అప్పటి ప్రభుత్వం 60 గజాల చొప్పున 278 పట్టాలను మంజూరు చేసింది. కానీ స్థానిక రాజకీయ నాయకుల



ప్రోద్బలంతో కబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి సుమారు 300 పట్టాల స్థలాలను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. దీనిపై మే 9న జనం సాక్షి ప్రచురించి వెలుగులోకి తెచ్చింది. దీనిపై గురువారం గండిపేట మండల ఎంఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి బుల్కాపూర్ నాలా ను మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ తో కలిసి పరిశీలించి అక్కడి ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ షెడ్లను తొలగించాలని కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకోవడంతో స్థానికులు ఇవి మా పట్టాలు అని అధికారులతో వాదించారు.దీనిపై నకిలీ పట్టాలు ఏరివేసి కబ్జా నిర్మాణాలను కూల్చివేస్తామని అలాగే ఇక్కడి ప్రభుత్వ స్థలంలో ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ లేదా అంబేద్కర్ భవనం నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మార్వో అన్నారు.

# గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం

- బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో దగాపడ్డ నిరుపేదలు
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామమే లేదని, మొదటి నుంచి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చింది కేవలం కాంగ్రెస్ సర్కారేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలం, పెబ్బేరు మున్సిపాలిటీలలోని దాదాపు 1600 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆరెస్ పాలనలో సంవత్సరానికి 5 ఇండ్లు కట్టుకుంటూ పోయిన ఇప్పటివరకు నిరుపేదలకు సొంత గూడు ఏర్పడి ఉండేదని, గూడు లేని నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టింపు లేకుండా ప్రవర్తించారని ఆయన



విమర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పట్టాల పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు 173 కోట్ల రూపాయల విలువ గల 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చమని అన్నారు.ఎన్నికల సమయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి నిర్మాణాలు చేపడతామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా పంపిణీ చేస్తామని, అదేవిధంగా స్టీలు సిమెంట్ సైతం తక్కువ ధరలకే అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పథకాలలో ఎవరైనా పైరవీ కారులు , అధికారులు, ప్రజా ప్రతినిధులు, పైసలు వసూలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే లబ్ధిదారులకు సూచించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే ప్రతి ఒక్కరిని మీరు గెలిపించి నాకు సహకరించాలన్నారు. ఇతర పార్టీలను గెలిపిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## అదానీ గ్రూప్ నుంచి మరో ఐపీఓ

గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ మరో కంపెనీని ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్లోకి తీసుకురానుంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ విమానాశ్రయ నిర్వహణ సంస్థ అయిన అదానీ ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌ను 2027 నాటికి స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ చేయనున్నట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఈ లక్ష్యంతో సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.
అదానీ గ్రూప్ తన వృద్ధి వ్యూహంలో భాగంగా రాబోయే కొన్ని సంవత్సరాల్లో వివిధ వ్యాపారాల్లో రూ.8 లక్షల కోట్లు (100 బిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టనుంది. ప్రస్తుతం గ్రూప్ భారతదేశంలో ఎనిమిది విమానాశ్రయాలను నిర్వహిస్తోంది, వీటిలో నవీ ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం కూడా ఉంది, ఇది త్వరలో ప్రారంభం కానుంది. సంస్థ తన మూలధన వ్యయాన్ని రెట్టింపు చేసి, గతంలో పదేళ్లలో ఖర్చు చేయాలనుకున్న 100 బిలియన్ డాలర్లను ఐదు నుంచి ఆరేళ్లలోనే పెట్టుబడిగా మార్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

## స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల మధ్య సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమై, ఒడుదొడుకులతో కదలాడాయి. కొంత సమయం లాభాల్లో ఉన్న సూచీలు, ప్రధాన షేర్లలో విక్రయాల ఒత్తిడితో నష్టాల్లోకి జారాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,000 పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 24,900 స్థాయి కంటే దిగువకు చేరింది. చివరికి రెండు ప్రధాన సూచీలు గణనీయమైన నష్టాలతో ముగిశాయి.
సెన్సెక్స్ ఉదయం 82,571.67 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,515.14) ఫ్లాట్‌గా ప్రారంభమై, ఇంట్రాడేలో 81,523.16 నుంచి 82,661.04 మధ్య కదలాడింది. తుదికి 823 పాయింట్ల నష్టంతో 81,691.98 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 24,825.90 వద్ద కనిష్ఠ స్థాయిని తాకి, 253 పాయింట్ల నష్టంతో 24,888 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.60గా కొనసాగింది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, టైటాన్, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, ఎల్అండ్‌టీ, ఎంఅండ్ఎం, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాలు ఆర్జించాయి.
అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్సు 3,382 డాలర్ల వద్ద కొనసాగింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం ప్రభావంతో విమానయాన రంగ షేర్లు నష్టపోయాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో) షేర్లు 3% కంటే ఎక్కువ క్షీణించగా, స్పైస్‌జెట్ షేర్లు 1.78% పడిపోయాయి. అమెరికా ప్రీమార్కెట్లో బోయింగ్ షేర్లు 8% పతనమయ్యాయి.

## 'సారీ' కలిసొచ్చింది

### ఒక్క 'సారీ' పోస్ట్‌తో ఎలాన్ మస్క్‌కు రూ.1600 కోట్ల లాభం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాటల యుద్ధంలో ఇటీవల దిగిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇప్పుడు వెనక్కి తగ్గారు. ట్రంప్‌పై తన వ్యాఖ్యలకు చింతిస్తున్నానంటూ 'ఎక్స్'లో పోస్ట్ చేసి సయోధ్యకు సిద్ధమయ్యారు. ఈ ఒక్క పోస్ట్‌తో మస్క్ సంపద రూ.1600 కోట్లకు పైగా (191 మిలియన్ డాలర్లు) అమాంతం పెరిగింది. బుధవారం తెల్లవారుజామున (అమెరికా కాలమానం) మస్క్ తన 'ఎక్స్' ఖాతాలో, "అధ్యక్షుడు ట్రంప్‌పై చేసిన పోస్టులకు చింతిస్తున్నా, అవి దూరం వెళ్లాయి" అంటూ విచారం వ్యక్తం చేశారు. ట్రంప్ ఈ క్షమాపణను అంగీకరించినట్లు వైట్ హౌస్ ధ్రువీకరించింది. ఈ పరిణామాలతో అమెరికా మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. ఫలితంగా, టెస్లా షేర్లు 0.10% పెరిగి 326.43 డాలర్లకు చేరాయి, మస్క్ నికర సంపద 411.4 బిలియన్ డాలర్లకు ఎగబాకింది. ఇటీవల ట్రంప్-మస్క్ వివాదం నేపథ్యంలో టెస్లా షేర్లు ఒక్క రోజులో 14% పతనమై, 152 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ ఆవిరైంది. అమెరికా ప్రభుత్వం రూపొందించిన 'బిగ్ బ్యూటిఫల్ బిల్'ను మస్క్ వ్యతిరేకించడం, ట్రంప్‌పై జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాల ఆరోపణలు, ఎన్నికల్లో తన మద్దతు లేకుంటే ట్రంప్ ఓడిపోయే వాడని చేసిన వ్యాఖ్యలతో వివాదం రాజుకుంది. ట్రంప్ మస్క్ వ్యాపారాలకు రాయితీలు, కాంట్రాక్టులపై కోత విధిస్తామని హెచ్చరించారు. చివరకు, మస్క్ వెనక్కి తగ్గి క్షమాపణ పోస్ట్ చేశారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 610 | ₹ 59.2 |
| వరంగల్ | ₹ 612 | ₹59.4 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 99,220 (24 క్యారెట్లు) | ₹ 8,9450 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹9,0200 (22 క్యారెట్లు) | ₹9,8400 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹1,19,000

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు ఉధృతం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మధ్యప్రాచ్యంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రాంతాన్ని ప్రమాదకరంగా పేర్కొన్న ట్రంప్, అమెరికా సైనిక కుటుంబాలు, దౌత్య సిబ్బందిని అక్కడి నుంచి తరలిస్తున్నట్లు తెలిపారు. "మధ్యప్రాచ్యం ప్రమాదకర ప్రాంతం. మా సిబ్బందిని తరలిస్తున్నాం. వారికి ఆ ప్రాంతాన్ని వీడాలని నోటీసులు జారీ చేశాం. ఏం జరుగుతుందో చూడాలి," అని ఆయన అన్నారు. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండకూడదని, అణు చర్చలు విఫలమైతే దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. బుధవారం ఒక ఇంటర్వ్యూలో, టెహ్రాన్ యురేనియం శుద్ధిని ఆపదనే నమ్మకం తనకు లేదని ఆయన తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా, ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్జాదే, అమెరికా దాడులకు పాల్పడితే ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. ఈ ఉద్రిక్తతల నడుమ అమెరికా తమ సిబ్బందిని తరలించే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, కువైట్‌లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో సిబ్బందిని తరలించడం లేదని స్పష్టం చేసింది. కానీ, కువైట్ అధికారులు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసి, అత్యవసరం కాని అమెరికా సిబ్బంది ప్రాంతాన్ని వీడాలని కోరారు. ఇరాన్‌తో అణు ఒప్పందం కోసం ట్రంప్ కొంతకాలంగా ప్రయత్నిస్తున్నారు. ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్నప్పటికీ, అవి విఫలమైనట్లు సమాచారం. మరోవైపు, ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడికి సిద్ధమవుతోందని మీడియా కథనాలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

## రష్యా డ్రోన్లను కూల్చితే నెలకు రూ.2.2 లక్షలు

రష్యా నుంచి ఉక్రెయిన్‌పై జరుగుతున్న డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ ప్రభుత్వం నూతన స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా సైన్యం లేకుండా వాలంటీర్లతో రష్యా డ్రోన్లను నిలువరించాలని యోచిస్తోంది. ఈ డ్రోన్లను కూల్చిన పౌరులకు నెలకు రూ.2.2 లక్షల నగదు బహుమతిగా అందజేస్తామని ప్రకటించింది. రక్షణ మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన ఈ పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ప్రతినిధి తారస్ మెల్నిచుక్ ఈ విషయాన్ని వెల్లడించారు. స్థానిక బడ్జెట్ నుంచి ఈ చెల్లింపులు జరుగుతాయని, మార్షల్ లా అమలులో ఉన్న రెండేళ్ల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం డ్రోన్ ఆపరేటింగ్‌లో శిక్షణ పొందిన వాలంటీర్లు, పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలతో రష్యా నుంచి వచ్చే డ్రోన్లను గుర్తించి నేలకూల్చాలి. ఈ వ్యూహం ద్వారా రష్యా ముప్పును సమర్థంగా ఎదుర్కోవచ్చని ఉక్రెయిన్ భావిస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. నిఘా, రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేయడంతో పాటు, ఉక్రెయిన్ విద్యుత్, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని రష్యా ఇరాన్‌కు చెందిన షహీద్ డ్రోన్లను విరివిగా ఉపయోగిస్తోంది. ఉక్రెయిన్ కూడా తన డ్రోన్ సామర్థ్యాన్ని విస్తరిస్తోంది. ఇటీవల 'స్పైడర్ వెబ్' ఆపరేషన్‌తో రష్యా ఎయిర్‌బేస్‌లపై భారీ దాడులు చేసిన సంగతి తెలిసిందే.



## బంగారం ధర మళ్లీ రూ. లక్ష దాటింది

హైదరాబాద్: బంగారం ధర మళ్లీ పెరిగి రూ.లక్ష మార్క్‌ను అధిగమించింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు, డాలర్ విలువ క్షీణత వంటి కారణాలతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధరలు ఊపందుకున్నాయి. దీన్ని అనుసరించి, దేశీయ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర గురువారం హైదరాబాద్‌లో రూ.1,00,210కి చేరగా, కిలో వెండి ధర రూ.1,08,700కు పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీలో 10 గ్రాముల బంగారం ధర రూ.97,650గా నమోదైంది, ఇది క్రితం సెషన్ (రూ.96,704)తో పోలిస్తే 0.97% పెరుగుదల. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర 0.6% పెరిగి 3,372.46 డాలర్లకు చేరింది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో కూడా బంగారం ధర 1.5% ఎగసింది.
అమెరికా డాలర్ విలువ రెండు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో విదేశీ కొనుగోలుదారులు బులియన్ మార్కెట్‌పై దృష్టి సారించారు. మధ్యప్రాచ్యంలో అనిశ్చితి, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య ఒప్పంద గందరగోళం వంటి కారణాలతో బంగారం డిమాండ్ పెరిగింది. కేంద్ర బ్యాంకులు కూడా పసిడిని రిజర్వ్ ఆస్తిగా భావించి కొనుగోళ్లను పెంచుతున్నాయి. "ఈ పరిస్థితుల వల్ల బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి," అని ఇండియా బులియన్ అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్షా కాంబోజ్ తెలిపారు.

## ట్రంప్ కార్డు వెయిటింగ్ లిస్ట్ ప్రారంభం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంపన్నుల కోసం కొత్త 'ట్రంప్ కార్డు' పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద 5 మిలియన్ డాలర్లు చెల్లించి అమెరికా పౌరసత్వం పొందే అవకాశం ఉంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. ఈ కార్డు ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా పరిగణించబడే అమెరికాలో ప్రవేశించవచ్చని ఆయన పేర్కొన్నారు. పోస్ట్‌లో వెయిటింగ్ లిస్ట్ కోసం లింక్‌ను కూడా జోడించారు, దీని ద్వారా ఆసక్తి ఉన్నవారు తమ పేరు, పుట్టిన దేశం, వృత్తి లేదా వ్యాపార వివరాలను నమోదు చేయాలి. ఈ సందర్భంగా, ట్రంప్ గత ఏప్రిల్‌లో 'గోల్డ్ కార్డు'ను తొలిసారి ప్రకటించారు. 5 మిలియన్ డాలర్లు చెల్లించిన వారికి నేరుగా పౌరసత్వం అందించే ఈ పథకం ప్రపంచవ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకు రూపొందించబడింది. ఈ విధానం ద్వారా సంపన్నులు అమెరికాలో పెట్టుబడులు పెట్టడం వల్ల స్థానిక ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ట్రంప్ విశ్వసిస్తున్నారు. ఇటీవల ఈ కార్డు ఫస్ట్ లుక్‌ను కూడా ట్రంప్ విడుదల చేశారు, ఇది గోల్డ్ కలర్‌లో ట్రంప్ ఫొటోతో రూపొందించబడింది.

## భారత్‌తో సంబంధాల బలోపేతానికి జీ7 సదస్సు మంచి అవకాశం: కెనడా



టొరంటో: భారత్‌తో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం కెనడాకు అవసరమని ఆ దేశ ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా విధించిన సుంకాలతో వాణిజ్య సంబంధాల ను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, భారత్‌తో చర్చలు జరపాలని కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మనీందర్ సంధూ నొక్కిచెప్పారు. వచ్చే వారం అల్బెర్టాలో జరిగే జీ7 సమావేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించడంపై కెనడా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి.
"జీ7 సదస్సు ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించే ముఖ్యమైన వేదిక. పరస్పర ఆర్థిక సహకారం, జాతీయ భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది. కొంతమంది నాయకుల నుంచి విమర్శలు వస్తున్నప్పటికీ, ఆర్థిక సంక్షోభ సమయంలో సహకరించుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చు," అని మనీందర్ మీడియాతో అన్నారు. జీ7 సదస్సులో జాతీయ భద్రత, విదేశీ జోక్యం, ఆర్థిక సహకారంపై చర్చలు జరగనున్నట్లు ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే స్పష్టం చేశారని ఆయన తెలిపారు.
మరోవైపు, కెనడాలో హింసకు చోటు లేదని మనీందర్ పునరుద్ఘాటించారు. భారత్‌తో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి, ముఖాముఖి చర్చలకు జీ7 సదస్సు మంచి వేదికని పేర్కొన్నారు. గతంలో ట్రూడో ప్రభుత్వ హయాంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందన్న ఆరోపణలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగా యి, దీంతో సంబంధాలు బలహీనపడ్డాయి. ఈ నేపథ్యంలో మనీందర్ తాజా వ్యాఖ్యలు వెలువడ్డాయి.

# బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం



## సాంకేతిక సమస్యలపై మళ్లీ దృష్టి

*అహ్మదాబాద్‌లో జరిగిన తాజా ప్రమాదంలో ఎయిర్ ఇండియా విమానం లండన్‌కు బయల్దేరిన కొద్ది క్షణాల్లోనే మేఘని ఘడాసర్ నివాస ప్రాంతంలో కూలిపోయింది. విమానం భవనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగాయి, భారీ పొగ కమ్మింది. అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. పలువురు మృతి చెందగా, కొందరు గాయాలతో బయటపడినట్లు సమాచారం. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.*

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం (ఫ్లైట్ నెంబర్ IX-171) టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లో కుప్పకూలింది. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌లో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనతో బోయింగ్ విమానాల భద్రతపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. డ్రీమ్‌లైనర్‌లో గతంలో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పటికీ, కుప్పకూలడం ఇదే మొదటిసారి. ఈ ఘటనతో అమెరికా ప్రీ-మార్కెట్‌లో బోయింగ్ షేర్లు 8% క్షీణించాయి.
బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ గురించిబోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్, అమెరికాకు చెందిన వైడ్-బాడీ విమానం, 2011లో విపణిలోకి వచ్చింది. ఇది 242-290 మంది ప్రయాణికులను మోసుకెళ్లగలదు మరియు 13,530 కిలోమీటర్ల నాన్-స్టాప్ ప్రయాణ సామర్థ్యం కలిగి ఉంది. ఈ విమానం 50% కంటే ఎక్కువ కార్బన్ ఫైబర్ సమ్మేళనాలతో నిర్మితమై, స్టీల్ కంటే బలమైనది, అల్యూమినియం కంటే తేలికైనది, ఇంధన సామర్థ్యం మరియు పర్యావరణ హితంగా ఉంటుంది. అయినప్పటికీ, హైడ్రాలిక్ లీక్‌లు, బ్యాటరీ సమస్యలతో గతంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌లు చేసిన సందర్భాలు ఉన్నాయి. బోయింగ్ ఇంజనీర్ సామ్ సలేహ్‌పూర్, 787 మరియు 777 మోడళ్ల నిర్మాణంలో నాణ్యతా లోపాలను గుర్తించి, వీటి తయారీని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బోయింగ్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. తాజా ప్రమాదంపై దర్యాప్తు ఈ ఆరోపణలకు సంబంధం ఉందా అని తేల్చనుంది.

### విమాన ప్రమాదాలు : కారణాలు



ఈ ఘటన విమాన భద్రత, సాంకేతిక లోపాలపై ప్రశ్నలు లేవనెత్తింది. విమాన ప్రమాదాలకు నాలుగు ప్రధాన కారణాలను నిపుణులు గుర్తిస్తున్నారు:

**సాంకేతిక లోపాలు:**
ఇంజిన్ వైఫల్యం, నావిగేషన్ సిస్టమ్ లోపాలు, ల్యాండింగ్ గేర్, రెక్కల సమస్యలు వంటివి విమానాలు కూలిపోవడానికి ప్రధాన కారణాలు.

**మానవ తప్పిదాలు:**
పైలట్ నిర్లక్ష్యం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ లోపాలు, అనుభవం లేని పైలట్ల తప్పుడు నిర్ణయాలు, సాంకేతిక సిబ్బంది తప్పిదాలు (ఇంధనం నింపకపోవడం, టైర్ ఒత్తిడి తనిఖీ చేయకపోవడం) కూడా ప్రమాదాలకు దారితీస్తాయి.

**కమ్యూనికేషన్ లోపాలు:**
పైలట్ మరియు కంట్రోల్ రూమ్ మధ్య సమన్వయ లోపం విమానాలు కూలిపోయే అవకాశాన్ని పెంచుతుంది. వాతావరణం: బలమైన తుఫానులు, మెరుపులు, భారీ వర్షం, వాతావరణ అస్థిరతలు విమాన నియంత్రణను కోల్పోయేలా చేస్తాయి.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రాజకీయ, సినీ ప్రముఖుల దిగ్భ్రాంతి

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం (ఫ్లైట్ IX-171) టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలో కుప్పకూలిన ఘటనపై రాజకీయ, సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా విచారం తెలిపిన పలువురు, ఈ ఘటన తమను కలచివేసిందని పోస్టులు పెట్టారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ ఈవెంట్‌ను రద్దు చేశారు.

**చంద్రశేఖరన్, ఎయిర్ ఇండియా ఛైర్మన్:** "అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన IX-171 విమానం ప్రమాదం విషాదకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. బాధితులకు సహాయం అందించేందుకు ఎమర్జెన్సీ టీమ్ పనిచేస్తోంది. త్వరలో మరిన్ని వివరాలు అందిస్తాం."

**హిమంత బిశ్వ శర్మ, అస్సాం సీఎం:** "ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది."

**చిరంజీవి:** "అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన IX-171 విమాన ప్రమాదం మాటలకు అందని విషాదం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి."

**జాన్వీ కపూర్:** "ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన వార్త నన్ను కలచివేసింది. ఇలాంటి ఘటనలను మాటల్లో వర్ణించలేం."

**దిశా పటానీ:** "హృదయవిదారక ఘటన. ప్రాణాలతో బయటపడినవారికి సకాలంలో సాయం అందాలని, బాధిత కుటుంబాలకు ధైర్యం లభించాలని ప్రార్థిస్తున్నా."

**అల్లు అర్జున్:** "ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం గురించి తెలిసి నా హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాలకు సానుభూతి."

**ఎన్టీఆర్:** "అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రయాణికులు, సిబ్బంది కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా."

**మంచు విష్ణు:** "ఈ విషాద సమయంలో ఇండోర్‌లో జరగాల్సిన కన్నప్ప ప్రీ-రిలీజ్ ఈవెంట్, సినిమా ట్రైలర్ విడుదలను రద్దు చేస్తున్నా. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా."

**అనుపమ్ ఖేర్:** "నమ్మలేని షాక్, నిస్సహాయత, విచారం. నా హృదయం ముక్కలైంది."

**అక్షయ్ కుమార్:** "ఎయిర్ ఇండియా విమాన ప్రమాద వార్తతో షాక్‌కు గురయ్యా. మాటలు రావడం లేదు. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా."

**వెంకటేశ్:** "ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాల గురించే ఆలోచిస్తున్నా."

**షారుఖ్ ఖాన్:** "అహ్మదాబాద్ విమాన ప్రమాదం నా హృదయాన్ని ముక్కలు చేసింది. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా."

**రామ్ చరణ్:** "అహ్మదాబాద్ విమాన ప్రమాద వార్త కలచివేసింది. ప్రయాణికులు, సిబ్బంది కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా."

**సాయి ధరమ్ తేజ్:** "అహ్మదాబాద్ విమాన ప్రమాద దృశ్యాలు హృదయవిదారకం."

మమతా బెనర్జీ, రాఘవ్ చద్దా, సోనూ సూద్, ఖుష్బూ, కంగనా రనౌత్, సన్నీ దేవోల్, పరిణీతి చోప్రా వంటి రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు సురేశ్ ప్రొడక్షన్స్, ద్వారకా క్రియేషన్స్ వంటి టాలీవుడ్ నిర్మాణ సంస్థలు సోషల్ మీడియా ద్వారా విచారం వ్యక్తం చేశారు.

### భారత్‌లో గతంలో జరిగిన కొన్ని ప్రముఖ విమాన ప్రమాదాలు :

**1988,** అహ్మదాబాద్: ఇండియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ 737-200 విమానం ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు వచ్చి, తక్కువ దృశ్యమానత కారణంగా చెట్టు, విద్యుత్ టవర్‌ను ఢీకొట్టి కూలిపోయింది. 133 మంది మరణించారు. పైలట్లు రన్‌వేను గుర్తించలేకపోయినట్లు కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైంది.

**1938,** డాటియా: భారత్‌లో తొలి విమాన ప్రమాదం. ఎయిర్ ఫ్రాన్స్‌కు చెందిన పోటెజ్ 62 విమానం మధ్యప్రదేశ్‌లోని డాటియాలో కూలిపోయింది. హనోయ్ నుంచి పారిస్‌కు వెళ్తుండగా, ప్రయాగ్‌రాజ్ నుంచి జోధ్‌పూర్‌కు ప్రయాణిస్తూ మంటల్లో చిక్కుకొని 7 మంది (3 సిబ్బంది, 4 ప్రయాణికులు) మరణించారు.

**1943,** లోనావాలా: టాటా నేషనల్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన స్టిన్సన్ మోడల్ విమానం కొలంబో నుంచి కరాచీకి వెళ్తుండగా మహారాష్ట్రలోని లీనావాలా కొండలపై కూలిపోయింది. 6 మంది మరణించారు.

**1949,** ఘాట్కోపర్: జకార్తా నుంచి ఆమ్‌స్టర్‌డామ్‌కు వెళ్తున్న లాక్‌హీడ్ కాన్స్టలేషన్ విమానం ముంబయిలోని ఘాట్కోపర్‌లో ప్రతికూల వాతావరణంలో కూలిపోయింది. 35 ప్రయాణికులు, 10 సిబ్బంది మరణించారు. పైలట్ తప్పిదం కారణమని నిర్ధారించారు. అమెరికన్ జర్నలిస్ట్ హెచ్ఆర్ నికర్‌బాకర్ కూడా ఈ ఘటనలో మరణించారు.

ఈ ప్రమాదాలు భారత విమానయాన చరిత్రలో గుర్తుండిపోయే దుర్ఘటనలుగా నిలిచాయి. అహ్మదాబాద్‌లో తాజా ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

"గత ఐదేళ్లలో భారత్‌లో జరిగిన విమాన ప్రమాదాల్లో అహ్మదాబాద్ ఘటన అత్యంత భారీదని నిపుణులు భావిస్తున్నారు. గతంలో జరిగిన కొన్ని ప్రముఖ ప్రమాదాలు:

- **2020,** కోజికోడ్: కరోనా సమయంలో దుబాయ్ నుంచి కేరళకు వచ్చిన బోయింగ్ 737-800 విమానం భారీ వర్షం కారణంగా 30 అడుగుల లోయలో పడి రెండుగా చీలిపోయింది. ఇద్దరు పైలట్లతో సహా 21 మంది మరణించారు, 100 మందికి పైగా గాయపడ్డారు.
- **2010,** మంగళూరు: ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లైట్ IX-812 రన్వే దాటి లోయలోకి దూసుకెళ్లి మంటల్లో చిక్కుకుంది. 166 మంది ప్రయాణికుల్లో 158 మంది మరణించారు, 8 మంది మాత్రమే బయటపడ్డారు.
- **1998,** పట్నా: ఆలయన్స్ ఎయిర్ బోయింగ్ 737-248 విమానం ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పి జనావాసంలోకి దూసుకెళ్లింది. 55 మంది ప్రయాణికులు, 5 మంది స్థానికులు మరణించారు.
- **1996,** హరియాణా: సౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 763 మరియు కజకిస్థాన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 1907 మధ్య గాలిలో ఢీకొనడంతో 340 మందికి పైగా మరణించారు.
- **1993,** ఔరంగాబాద్: ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం టేకాఫ్ సమయంలో రన్వేలో ట్రక్కును ఢీకొట్టి మంటల్లో చిక్కుకుంది. 118 మంది ప్రయాణికుల్లో 55 మంది మరణించారు.
- **1990,** బెంగళూరు: ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 605 రన్వేను తాకినప్పుడు కుప్పకూలింది. 146 మంది ప్రయాణికులు, 92 మంది సిబ్బంది మరణించారు.

ఈ ఘటనలు భారత విమానయాన చరిత్రలో పెను సవాళ్లుగా నిలిచాయి. తాజా అహ్మదాబాద్ ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది.

# దుద్దిళ్ల శ్రీను ఏనాడైన ప్రజల కోసం పోరాటం చేసిండా..?

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించదు
- బానిసలుగా ఎన్నాళ్లుంటరో ఆలోచన చేయాలే
- 17 నెలలైనా మార్కెట్ కమిటీ నియమించని మంథని ఎమ్మెల్యే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, జూన్ 12 (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గంలో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన నాయకులు పదవులకు అర్హులు కాదా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం తమ జీవితాలను అంకితం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలుకుని ఈనాటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీతో పాటు అగ్రవర్ణాల్లోని నాయకులు పార్టీ కోసం పని చేశారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలోని ఏ సామాజిక వర్గ నాయకుడికి సరైన పదవి, గౌరవం ఇవ్వలేదన్నారు. గతంలో పీసీసీ సభ్యుడిగా శ్రీధర్‌బాబుతో పాటు మాజీ ఎంపీపీ బొల్లంకొండ కిష్టయ్యను నియమించారని, కానీ ఆయన ఇప్పటి వరకు ఈ సమాజానికి ఎవరో తెలియని దుస్థితి ఇక్కడ నెలకొందన్నారు. పీసీసీ మెంబర్ అయినా ఆయన ఫోటో ఏనాడు పెట్టలేదని, సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. కానీ దుద్దిళ్ల కుటుంబంలో ఎవరికి పదవులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారని, ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలు ఈనాడు దుద్దిళ్ల శ్రీనుబాబు వరకు అదే దోరణిలో పార్టీ నాయకులు ఉన్నారని అన్నారు. దుద్దిళ్ల శ్రీను ఏనాడైనా ప్రజల కోసం పోరాటం చేసిండా, కనీసం ధర్నాలు రాస్తారోకోలో పాల్గొన్నడా అని ప్రశ్నించారు. ఎలాంటి ప్రజా సేవ చేయని దుద్దిళ్ల శ్రీనుకు పీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించిన కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీలో సీనియర్ నాయకులను గుర్తించలేదన్నారు. ఒక మేధావి చెప్పినట్లుగా కాంగ్రెస్ పార్టీలో 80ఏండ్ల వ్యక్తి నుంచి 20ఏండ్ల వ్యక్తి వరకు చూస్తే అర్థం అవుతుందన్నారు. బానిసలుగా ఉండే వాళ్లకు అవమానం, గౌరవం అంటే తెలియదని, అవి ఎక్కడ దొరుకుతాయనే దుస్థితి ఈ నియోజకవర్గంలో ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో వాళ్లకు పదవులు అవసరం ఉండి బొడ్డు మల్లయ్య అనే నాయకుడికి రాష్ట్ర కమిటిలో ఓ పదవి ఇచ్చారని, మళ్లీ అధికారంలోకి వచ్చాక కనీసం ఆయన ఊసే ఎత్తలేదన్నారు. 17నెలల తర్వాత అంగులోతు సుగుణను గుర్తించి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించారని ఆయన అన్నారు. ఈ పదవులు కేవలం జెండాలు మోయడం దుద్దిళ్ల కుటుంబానికి సేవ చేయడం తప్ప మరోదానికి ఉపయోగం ఉండదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ఇంకా మంథని నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదని, పక్కనే ఉన్న పెద్దపల్లి, రామగుండం, భూపాలపల్లిలాంటి నియోజకవర్గాల్లో మార్కెట్ కమిటీలు, దేవస్థాన కమిటీలు నియామకం అయ్యాయని, కానీ మంథనిలోమాత్రం మార్కెట్ కమిటిని మంథని ఎమ్మెల్యే ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఆనాడు తాము పదవిలో ఉంటే తమ వెంట ఉండే వాళ్లంతా పదవుల్లో ఉండాలనే కోరుకున్నామని, ప్రతి ఒక్కరికి అందిన అవకాశాలు కల్పించామన్నారు. ముత్తారం మండలంలో ఒక్క ఎంపీటీసీ గెలిస్తే అక్కడ ఎంపీపీని చేశామన్నారు. అలాగే రామగిరి, కమాన్‌పూర్‌లో సైతం తమ పార్టీ వారికే అవకాశాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు. ఎక్కడ ఎవరిని అవమానించలేదని, అందలం ఎక్కించామని ఆయన తెలిపారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ తమ జీవితాలను అర్పించే వాళ్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పదవికి అర్హులు ఎంతో మంది ఉన్నారని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి మల్లయ్య, మహాదేవ్‌పూర్‌లో వామన్‌రావు, రామగిరికి చెందిన వనం రాంచందర్‌రావు, కమాన్‌పూర్‌లో కోలేటి నాగభూషణం, కోలేటి మారుతి, కాటారంలో నవీన్‌రావు, దామెరకుంట నుంచి శంకర్‌గౌడ్, మహదేవ్‌పూర్ లోకాంగ్రెస్ పార్టీకి తన జీవితన్నే అంకితం చేసిన కోట రాజబాపు, మంథనిలో అజీంఖాన్, నూకల బానయ్య, వల్లెంకుంటలో కొండ రాజమ్మలాంటి వాళ్లు ఎంతో మంది ఉన్నారని ఆయన వివరించారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తింపు ఇవ్వరని, పదవుల్లో మాత్రం దుద్దిళ్ల కుటుంబసభ్యులే ఉండాలన్నదే ఇక్కడ జరుగుతుందన్నారు. దుద్దిల్ల శ్రీను తర్వాత మంత్రి కుమారుడిని తీసుకువస్తారని ఆయన అన్నారు. ఇక అన్న తమ్ముడు కొడుకులకే పదవులు ఉంటాయని, పార్టీ శ్రేణులు మాత్రం జెండాలు మోయడం, ఆ కుటుంబానికి సేవ చేయడమేనని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు అగ్రవర్ణాల నాయకులు సైతం ఆలోచన చేయాలని, అభివృద్ధిలో సేవలో ఎక్కడ ఉన్నామని ఆలోచించాలన్నారు.

# విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, జూన్ 12 (జనంసాక్షి) :** మామునూరు విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి మామునూరు విమానాశ్రయంలో రోడ్ల నిర్మాణం చేసే ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పల్లి నుండి నేషనల్ హైవే వరకు, నక్కలపల్లి నుండి గాడిపల్లి, గాడిపల్లి బైపాస్ వరకు ఏర్పాటు చేయనున్న రోడ్ల స్థలాలను పరిశీలించి ప్రభుత్వానికి పంపడానికి త్వరితంగా ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి రమేష్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్, తహసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం వరద నష్ట నివారణపై చర్యలు తీసుకోవాలి



**నిర్మల్ రూరల్, జూన్ 12 (జనం సాక్షి) :** రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని,అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు,నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు. సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని,ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలో ఘనంగా పాఠశాల పునఃప్రారంభం



**కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఘనంగా పునఃప్రారంభ సమావేశాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేసవి సెలవులకు ఆనందోత్సాహాలతో ముగింపు పలికిన విద్యార్థులు నూతన విద్యాసంవత్సరానికి తిరిగి రావడంతో పారమిత విద్యాసంస్థల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడింది. పాఠశాల పునఃప్రారంభ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులను స్వాగతించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించి విద్య గొప్పతనాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉత్సాహపరిచే ఆటలు, పాటలు, నృత్యాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, కొత్త విద్యా సంవత్సర నిర్ణయాలు విద్యార్థులకు వివరించారు. ఈ పునఃప్రారంభోత్సవం విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపి, రాబోయే విద్యా సంవత్సరానికి శుభారంభం పలికింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు నూతన విద్యాసంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు బంగారు పతకాలు

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) :** విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించాలని వాటిలో పాల్గొనెలా ఆసక్తి కనబర్చాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు వివిధ జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సహించాలని తద్వారా వారు పలు విషయాల పట్ల పట్టు సాధించగలుగుతారని, సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని తెలుపుతూ ఉపాధ్యాయులు భోదిస్తున్న వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించి పట్టు సాదించే దిశగా పయనించాలని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తున్నామని విధిగా వారు వాటిలో పాల్గొంటూ ఘనవిజయాలను నమోదు చేస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో పలు పోటీ పరీక్షల వారు నిర్వహించిన పలు జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘన విజయాలను నమోదు చేశారని హర్షం వక్తం చేశారు. రసగ్న, 9వ తరగతి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో బంగారు పతకం, హేమంత్ జాదవ్ 10వ తరగతి, కంప్యూటర్ ఒలంపియాడ్లో బంగారు పతకం, ఎ. శ్రీయాన్ రెడ్డి, 4వ తరగతి, యు. సాత్రివ్, 6వ తరగతి, ఇ. లిఖిత్ కుమార్, 8వ తరగతి, పి. నమన్విత, 10వ తరగతి, హింది ఒలంపియాడ్ లో బంగారు పతకాలు, హవీష్ రెడ్డి, 6వ తరగతి, యం. శివేన్ రెడ్డి, 8వ తరగతి, సోషల్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు, ఎ. యశ్ చంద్ర, 9వ తరగతి, సోషల్ ఒలంపియాడ్ స్టేట్ టాపర్, బి. తనమయి, 7వ తరగతి, నేషనల్ ఎస్సే ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్, ముగ్గా హాసిని, 10వ తరగతి, ఇంటర్నేషనల్ డ్రాయింగ్ ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్ ,ఎ. శ్రీయాన్ రెడ్డి, 4వ తరగతి, సోషల్ ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్ లు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి, జూన్ 12 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన,నాణ్యమైన, రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి మెనూ తయారుచేసి అందిస్తున్నారని వివరించారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టారని తెలిపారు. శిక్షణ తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణం కోసం 200 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు..రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్య వ్యవస్థలో మార్పు తీసుకువచ్చి, పేద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో విద్య సంవత్సరం మొదలు కాక ముందే రాష్ట్రంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

ఉపాధ్యాయుడిని అభినందించిన విప్ మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కాపిల్ల నరేష్ తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతిలో చేర్పించి విప్ చేతుల మీదగా అడ్మిషన్ తీసుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడై ఉండి తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం పట్ల విప్ నరేష్ ను అభినందించారు.. ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు.

# భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్సెటీపేట్, జూన్ 12 (జనం సాక్షి) :** భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును తహశిల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని మార్చురీ గది నిర్మాణ పనులు సందర్శించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్, వంటశాల, గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని, సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించేలా విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మైనార్టీ, జిల్లా పరిషత్ బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల గదులు, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) :** మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి మాట్లాడుతూ... 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

- విద్యార్థుల నమోదు పైన ప్రత్యేక దృష్టి
- విద్యారంగంలో జిల్లా ముందంజ
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా




**జనగామ ప్రతినిధి, జూన్ 12 (జనంసాక్షి) :** జనగామ మండలం లోని ఎర్రకుంటా తండా ప్రాథమిక పాఠశాల ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించడం జరిగింది..కలెక్టర్ మాట్లాడుతూ ఈ పాఠశాల గత సంవత్సరం విద్యార్థులు లేక మూత పడగా, ఈ సంవత్సరం 28 మంది విద్యార్థులు చేరారని , మరో 30 మంది వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు. పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశ నిర్వహించి వారికి ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల కు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు రెండు జతల దుస్తులు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, పౌష్టికాహారం, మెరుగైన విద్య ను అందిస్తుందన్నారు. ఈ పాఠశాలకి 28 మంది విద్యార్థులను వచ్చేలా కృషి చేసిన రేష్మ టీచర్ ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. అనంతరం కలెక్టర్చే తుల మీదుగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ అందించారు. కలెక్టర్ ఆర్డీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు కూడా వారి వారి పరిధిలో గల పాఠశాలలను గురువారం సందర్శించారు. బడిబాటలో ఈ రోజు వరకు (1607) కొత్త ప్రవేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో మరియు (821) ప్రవేశాలు కేజీబీవీ పాఠశాలల్లో 6 నుండి 12 వ తరగతి వరకు కొత్త ప్రవేశాలు జరిగినవి. జిల్లాలో గత సంవత్సరం మూతపడింది 9 పాఠశాలలు ఈరోజు తిరిగి ప్రారంభించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఓ భోజన్న, డి. డబ్ల్యూ. ఓ. ఫ్లోరెన్స్, శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 212 పరుగులకు ఆసీస్ ఆలౌట్

- రాణించిన వెబ్ స్టర్, స్మిత్
- ఆసక్తికరంగా డబ్ల్యుటీసీ ఫైనల్




లండన్ (జనంసాక్షి) : ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. బుధవారం ఇంగ్లాండ్ లోని క్రికెట్ మక్కా లార్డ్స్ మైదానంలో ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో పేసర్లు సత్తా చాటారు. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్.. కేవలం 56.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ స్టన్నింగ్ ఫిఫ్టీ (92 బంతుల్లో 72, 11 ఫోర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కగిసో రబాడా ఈ మైదానంలో రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన (5/51) తో ఆకట్టుకున్నాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి రోజు ఆటముగిసే సరికి 22 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (16) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ స్టార్క్ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్ కు ఏదీ కలిసి రాలేదు. ఉస్మాన్ ఖవాజా డకౌట్ కాగా, కామెరాన్ గ్రీన్ (4) త్వరగానే ఔటయ్యాడు. కాసేపటికే మార్నస్ లబుషేన్ (17), డేంజరస్ ట్రావిస్ హెడ్ (11) కూడా ఔట్ కావడంతో 67/4 తో కష్టాల్లో పడింది. ఈ దశలో వెటరన్ స్టీవ్ స్మిత్ అద్భుత ఫిఫ్టీ (112 బంతుల్లో 66, 10 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. తన అనుభవన్నంతా రంగరించి, వెబ్ స్టర్ తో కలిసి గేమ్ చేంజింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మధ్యలో ఎల్బీ ఔట్ నుంచి తప్పించుకున్న వెబ్ స్టర్ వన్డే తరహాలో ఆడాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 79 పరుగులు జోడించడంతో ఆసీస్ కోలుకుంది. ఫిఫ్టీ తర్వాత స్మిత్ ఔట్ కాగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లను ప్రొటీస్ పేసర్లు పెవిలియన్ కు పంపారు. చివర్లో వెబ్ స్టర్ ఔట్ కావడంతో ఆసీస్ ఇన్నింగ్స్ త్వరగానే ముగిసింది. మిగతా బౌలర్లలో మార్కో యన్సెన్ కు మూడు వికెట్లు దక్కాయి. ప్రస్తుతం ఆసీస్ కంటే 169 పరుగుల వెనుకంజలో సఫారీలు నిలిచారు. ఆసీస్ ని తక్కువ స్కోరుకే ఆలౌట్ చేశామన్న ఆనందం సౌతాఫ్రికాకు ఎక్కువ సేపు మిగలలేదు. ఫస్ట్ ఓవర్ ఆఖరి బంతికి ఐడెన్ మార్క్రమ్ డకౌట్ అవడంతో ప్రొటీస్ వికెట్ల పతనం ప్రారంభమైంది. మూడు ఫోర్లతో కాస్త ధాటిగా ఆడిన రికెల్టన్ కూడా స్టార్క్ కే చిక్కాడు. దీంతో 19 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కాసేపటికే వియాన్ మల్డర్ (6),, ట్రిస్టన్ స్టబ్స్ (2) ఔట్ కావడంతో ప్రొటీస్ 30/4 తో చిక్కుల్లో పడింది. ఇక మరో ఎండ్ లో చాలా ఓపికగా ఆడిన కెప్టెన్ టెంబా బవుమా (37 బంతుల్లో 3 బ్యాటింగ్), డేవిడ్ బెడింగ్ హామ్ (8 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. ఇక ఇప్పటివరకు రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లు జరుగగా, 2021లో న్యూజిలాండ్, 2023లో ఆసీస్ విజేతగా నిలిచాయి. ఈ రెండుసార్లు భారతే రన్నరప్ గా నిలిచింది. ఇక ఈ సారి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతున్న ఆసీస్.. రెండోసారి విజేతగా నిలవాలని భావిస్తోంది. ఇక తొలిరోజే 14 వికెట్లు పడటంతో నాలుగు రోజుల్లోపే ఈ మ్యాచ్ ముగుస్తుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## మరోసారి చెలరేగిన వైభవ్ సూర్యవంశీ



లండన్ (జనంసాక్షి) : వైభవ్ సూర్యవంశీ మరోసారి చెలరేగాడు. ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు ఎన్‌సీఏలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. క్రీజులో ఉన్న ఆద్యంతం 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్ కేవలం 90 బంతుల్లో 190 పరుగులు చేశాడు. వైభవ్ ఎన్ని సిక్సర్లు బాదాడో ఖచ్చితంగా తెలియదు కానీ క్రీజులో ఉన్నంత సేపు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో భాగమైన వైభవ్ సూర్యవంశీ కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 206 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 250కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్ సూర్యవంశీ, క్రిస్ గేల్ తర్వాత ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రెండవ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ ఇంగ్లాండ్‌లో పర్యటించే అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు, బెంగళూరులో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ మరోసారి అభిమానులను అలరించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో, భారత అండర్-19 జట్టు ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతోంది. ఆ తర్వాత 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. దీని తర్వాత, 2 మల్టీ-డే మ్యాచ్‌లు కూడా ఆడతారు.

# స్టీవ్ స్మిత్ రికార్డుల వర్షం



లండన్ (జనంసాక్షి) : 'క్రికెట్ కా మక్కా' అని పిలుచుకునే లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో సాధించే ఘనత క్రికెటర్లకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆ స్టేడియంలో చిన్న రికార్డు నమోదైన, పాత రికార్డు బద్దలైనా ప్లేయర్లకు అది ఆ క్షణం ఒక చరిత్ర అవుతుంది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ స్టీవ్ స్మిత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మొదటి రోజున చారిత్రాత్మక ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తూ, 99 సంవత్సరాల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. 1926లో ఆస్ట్రేలియాకు చెందిన వారెన్ బార్డ్స్లీ సాధించిన రికార్డును బద్దలుకొట్టాడు స్మిత్. ఆస్ట్రేలియా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ ను పేలవంగా మొదలుపెట్టింది. మొదటి రోజు ప్రారంభంలోనే కేవలం ఏడు ఓవర్లలోనే జట్టులోని ఇద్దరు స్టార్ బ్యాటర్లు ఔటయ్యారు. అయితే స్టీవ్ స్మిత్ ఒక ఎండ్‌లో క్రీజులో నిలబడి ఓపికగా బ్యాటింగ్ చేశాడు. అతను 112 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 66 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనేక రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. స్మిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ ఆస్ట్రేలియాకు స్కోరు అందించడమే కాకుండా, లార్డ్స్‌లో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ బ్యాట్స్‌మన్ గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా మాజీ బ్యాట్స్‌మన్ వారెన్ బార్డ్స్లీ పేరిట ఉంది, అతను 1909 నుండి 1926 వరకు లార్డ్స్‌లో 5 టెస్ట్ మ్యాచ్‌ల 7 ఇన్నింగ్స్‌లలో 575 పరుగులు చేశాడు. స్మిత్ 591 పరుగులు చేశాడు. స్మిత్ ఈ మైదానంలో 2 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు సాధించాడు. ఈ మ్యాచ్ సందర్భంగా స్మిత్ క్రికెట్ చరిత్రలో ఇద్దరు గొప్ప ఆటగాళ్లు అయిన సర్ డాన్ బ్రాడ్‌మన్, గ్యారీ సోబర్స్‌ను కూడా అధిగమించాడు. బ్రాడ్‌మన్ లార్డ్స్‌లో 4 టెస్ట్ మ్యాచ్‌ల 8 ఇన్నింగ్స్‌లలో 551 పరుగులు చేశాడు. గ్యారీ సోబర్స్ 5 టెస్ట్‌ల 9 ఇన్నింగ్స్‌లలో 571 పరుగులు చేశాడు. తన తదుపరి ఇన్నింగ్స్‌లో మరో 9 పరుగులు చేస్తే, లార్డ్స్ లో టెస్ట్ క్రికెట్‌లో 600 పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి బ్యాటర్ అవుతాడు. స్మిత్ లార్డ్స్ మైదానంలో రికార్డుల వర్షం కురిపించాడు.

# కుర్రాళ్లకు ఇదే సరైన సమయం

- సత్తా చాటేందుకు ఇదే సరైన అవకాశంగా భావించాలి
- యువ ఆటగాళ్లకు గంభీర్ కీలక సూచన



న్యూఢిల్లీ (జనంసాక్షి) : తమను తాము నిరూపించుకునేందుకు కుర్రాళ్లకు ఇదే సరైన సమయం అని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ నేపథ్యంలో టీమిండియా యువ ఆటగాళ్లను ఉద్దేశించి గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లు లేరని, వారి గైర్హాజరీలో సత్తా చాటేందుకు ఇదే సరైన అవకాశంగా భావించాలని కుర్రాళ్లకు సూచించాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించగా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా వీడ్కోలు పలికారు. దాంతో శుభ్‌మన్ గిల్‌ను టీమిండియా నయా టెస్ట్ సారథిగా నియమించగా.. రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరుకున్న టీమిండియా ముమ్మరంగా సాధన చేస్తోంది. ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా కుర్రాళ్లను ఉద్దేశించి గంభీర్ చేసిన వ్యాఖ్యలను బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.'ప్రస్తుతం మనం ఉన్న స్థితిని రెండు విధాలుగా చూడొచ్చు. ఒకటి మనం ముగ్గురు అత్యంత అనుభవం కలిగిన ఆటగాళ్లు రోహిత్, విరాట్, అశ్విన్ లేకుండా బరిలోకి దిగుతున్నాం. రెండోది దేశం కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయడానికి మనకు ఉన్న అద్భుతమైన అవకాశంగా చూడటం. ఈ జట్టులో గెలవాలనే కోరిక, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని నేను అనుకుంటున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మనం కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వస్తే.. మనం పోరాడటం ప్రారంభిస్తే.. ప్రతీ సెషన్, ప్రతీ గంట, ప్రతీ బంతిని మనం చిరస్మరణీయంగా మలుచుకోగలం. ఆ ప్రయత్నాన్ని ఈ రోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి లేదు. అందుకోసం ప్రతీ ట్రైనింగ్ సెషన్‌ను ఉపయోగించుకుందాం. దానికి అనుగుణంగా శిక్షణ పొందుదాం. బౌలర్లు అయినా.. బ్యాటర్లు అయినా.. ఒత్తిడిలో ఎలా ఆడబోతున్నామో ఇక్కడే తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం. ప్రతీ బంతిని ఒక ఉద్దేశంతో ఆడుదాం.'అని గంభీర్ కుర్రాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.

# విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలి
- ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఎదగాలి
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క




ములుగు బ్యూరో/ఏటూరునాగారం, జూన్12(జనం సాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున ప్రారంభ కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను అందించడం గొప్ప విషయమని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యపై దృష్టిపై సారించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాములను కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికే 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మరో 150 కంప్యూటర్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు సైతం పాఠశాలల్లో విద్యార్థి తరహాలో కొనసాగుతూ నాణ్యమైన విద్యను అందించేందు కృషి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెదిగిలినప్పుడే విద్యార్థినీ, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదుగుతారని సూచించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని,పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వారికి సూచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఏఎస్పి శివం ఉపాధ్యాయ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



పాలకుర్తి, జూన్ 12(జనంసాక్షి) : పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీనారాయణపురం, హరిజనకాలనీ, తొర్రూరు గ్రామాల్లో రూ. 35 లక్షల నిధులతో సీసీరోడ్లు, సైడ్ డ్రైనేజీల పనులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాం తాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా హరిజన కాలనీల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరి చేసి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. సీసీరోడ్లు, సైడ్ డ్రైనేజీలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి నిర్మిస్తామన్నారు. పనుల్లో నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని కోరారు. కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, బుర్క కుమారస్వామి, యాకయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, ప్రభాకర్, గిలకత్తుల సుధాకర్, తదితరులు ఉన్నారు.

# నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న కోవిడ్ వాలంటీర్స్

- పేదలకు ఆపదలో అండగా..
- ఎనిమిది లక్షల విరాళాలు సేకరించి సేవలు



బెల్లంపల్లి, జూన్ 12, (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని కోవిడ్ వాలంటీర్స్ నెన్నెల అనే వాట్సాప్ గ్రూప్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ నాలుగేళ్ళ ప్రయాణంలో ఎంతో మంది పేదలకు అత్యవసర పరిస్థితుల్లో ఆదుకుంది. కోవిడ్ సమయంలో కోవిడ్ బారిన పడిన ప్రజలకు సేవ చేయడానికి ఏర్పాటు చేయబడ్డ కోవిడ్ వాలంటీర్స్ వాట్సాప్ గ్రూప్ కోవిడ్ బారిన పడిన వారికి నిత్యవసర సరుకులు, మందులు, ఇతరత్రా సామాగ్రి అందించి ఆదుకున్నారు. కోవిడ్ అనంతరం ఇదే వాట్సాప్ గ్రూప్ ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడానికి కృషి చేసింది. ఆపదలో ఉన్నవారికి గ్రూప్ సభ్యులు తలా కొంత పోగుచేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచారు. ఇప్పటివరకు 8,01866/- రూపాయలు విరాళాల రూపంలో అందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు భీం పుత్ర శ్రీనివాస్ జలంపల్లి మదిలో పుట్టిన ఈవాట్సాప్ గ్రూప్ ఇప్పుడు పేదలకు ఆశాదీపంగా మారింది. ఈసందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కొండంత సాయానికి కోటి ప్రణామాలు, ఒక్కరి కోసం అందరం, అందరికోసం ఒక్కరం, ఒకరికొకరం మనమంతా సమాజ హితం కోసమే అని అన్నారు. సమాజంలో నిత్యం ఎన్నో బాధలను అనుభవిస్తున్న అట్టడుగు వర్గాలు పేద కుటుంబాలు, రెక్కాడితే డొక్కాడని పరిస్థితులలో, ప్రాణాపాయ స్థితిలో, దిక్కుతోచక మన సాయాన్ని కోరుతూ ఆపన్న హస్తం కోసం చేయి చాచగానే, మేమున్నామని సంపూర్ణమైన నిండు మనసుతో గుండెలకు హత్తుకుంటున్న మానవతామూర్తులకు శతకోటి వందనాలు తెలిపారు. ఎందరో ఆర్థిని తీర్చి, కన్నీళ్ళను తుడిచి, దుఃఖాన్ని దూరం చేసిన మనసున్న మహారాజులకు వందనాలు సమర్పించారు. నాడు మే 2021 ప్రపంచం అల్లకల్లోలమైన కోవిడ్ సంక్షోభంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న మన నెన్నెల మండల గ్రామీణ ప్రజల బాధల నుంచి, బుద్ధి జీవులుగా ప్రారంభించిన కోవిడ్ వాలంటీర్స్ ప్రయాణం పేదలకు దన్నుగా నిలిచి, ప్రపంచ సంక్షోభం నుండి సంక్షేమం వైపు కోవిడ్ బాధితులను మనవంతుగా , తోచిన విధంగా రక్షించుకోగలిగాము అన్నారు. దానికి కొనసాగింపుగా నాలుగు సంవత్సరాలుగా ఎంతోమంది దయార్ద్ర హృదయులైన దాతల ద్వారా సేకరించి మీ తరపున విరాళంగా అందజేసిన విరాళం నేటికీ 8,01866/- అక్షరాల ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలను బాధితులకు అందజేసి, బాధిత కుటుంబాలకు స్వాంతనగా నిలబడటం జరిగిందన్నారు. ప్రతీ పైసా బాధిత కుటుంబాలకు మీ సహకారంతో పారదర్శకంగా చేర్చగలిగాం అన్నారు. జేబులో నుండి ఒక్క రూపాయి దానం చేయని పరిస్థితుల్లో, కనీసం సింగిల్ టీ కూడా విదల్చని నేటి సమాజంలో మీ దాతృత్వంతో ఎనిమిది లక్షలకు పైగా బాధితులకు అందజేసే కరుణను చూపింది. ఇదేకాక ఎందరికో రక్తదానంతో ప్రాణదానం చేయగలిగాం అన్నారు. విద్యాదానాన్ని అందించగలిగాం, నేత్రదానం, అవయవ, దేహదానంతో చైతన్య స్ఫూర్తినీ రగల్చగలిగాం అన్నారు. కష్టకాలంలో ఎందరో బాధ్యత కలిగిన వివిధ రంగాల ప్రముఖులు ఎలాంటి గుర్తింపునూ ఆశించక, ఆపన్నహస్తాన్ని అందించారన్నారు. నెన్నెల మండలంతో పాటు వివిధ ప్రాంతాల, హోదాల మానవతమూర్తులు భాగస్వామ్యమై పనిచేస్తున్నందుకు వారికి శతధా, సహస్రధా ఋణపడి ఉంటామన్నారు. ఒక సామాన్య ఉపాధ్యాయున్ని నమ్మి ఈ బాధ్యతను కొనసాగించేలా చేస్తున్న మీ అందరికీ ఏమిచ్చి ఋణం తీర్చుకోగలను. ఇందులో భాగస్వామ్యమై పనిచేసిన, పనిచేస్తున్న బుద్ధి జీవులందరికి ప్రణవిల్లుతున్నాను. ఒక్కరేమిటి విద్యార్థుల నుండి మొదలు కూలీలు, యువత, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,రాజకీయ నాయకులు, విలేఖరులు ఇలా సబ్బండవర్గాల సుసంపన్న మనసుతో కోవిడ్ వాలంటీర్స్ ఒక విజవంతమైన, ఆదర్శ నమూనాను సమాజానికి అందించగలిగింది. ఇందులో భాగస్వామ్యమై పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. సహాయం, మీ దయార్థ హృదయం, మీ మానవతాస్ఫూర్తి పేదల పక్షాన ఎల్లవేళలా నిలుస్తుందని, నిలవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. ఈ స్ఫూర్తి రెట్టింపు బాధ్యతను మనందరి భుజస్కందాలపై నిలుపుతుందని తెలిపారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట, జూన్ 12 (జనంసాక్షి) : విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలను డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా విద్యాధికార్ యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా అన్ని పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., ఎస్.డి.ఎఫ్. నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మానవ తప్పిదాలు సహజమని, చెడు జరిగినప్పుడు మాత్రమే ప్రచారం చేయడం కాకుండా మంచి విషయాలపై విస్తృత ప్రచారం చేయాలని, విద్యార్థులను సన్మార్గం వైపు నడిపించాలని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేది, భవిష్యత్కు ఉపయోగపడేది విద్య మాత్రమేనని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం 2047 రైసింగ్ లక్ష్యంగా పని చేస్తుందని, ప్రస్తుత అంగన్వాడీ పిల్లలు 2047 నాటికి వర్క్ ఫోర్స్కు ఎదుగుతారని, వారి అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ లక్షెట్టిపేటలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలు రాబోయే తరాలకు శాశ్వత చిరునామాగా నిలిచిపోతాయని, ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల- జూనియర్ కళాశాల భవన నిర్మాణం ఇంత త్వరగా పూర్తి కావడంలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించిందని, 10 నెలల కాలంలో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిని బహిష్కరించిన పెద్ద ధన్వాడ

## ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు నిరసనగా ప్రజల నిర్ణయం



**రాజోలి, జూన్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్రమాన్ని నేడు రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడలో గ్రామస్తులు బహిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కంపెనీ ఏర్పాటు వల్ల తమ పంట భూములు బీడు భూములుగా మారే ఆవకాశం ఉందని, సమీపంలోని ప్రజలు కూడా ఆనారోగ్యానికి గురయ్యే ఆవకాశాలున్నాయని వెంటనే అనుమతులు రద్దు చేయించాలని కోరారు. ప్రజల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రైతులు హామీచ్చారు. ఇథనాల్ వివాదంలో భాగంగా రైతులపై అక్రమంగా కేసులు ఎత్తివేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఇథనాల్ తమ గ్రామంలో రద్దయితే ప్రభుత్వ పథకాలని వాళ్లు ఆస్వాదిస్తామని రైతులు పేర్కొన్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా నిర్మించతలపెట్టిన పరిశ్రమను నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై నమోదైన కేసులను తక్షణమే ఎత్తివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

### నేడు గద్వాల కలెక్టరేట్‌లో రైతుల సమావేశం



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు గద్వాల కలెక్టరేట్‌లో జిల్లా రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రానున్నారని తెలిపారు. రాజోలి మండలం పెద్ద ధన్వాడ, 12 గ్రామాల రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. తక్షణమే ఇథనాల్ ఫ్యాక్టరీ ని రద్దు చేయాలని, రైతుల పైన పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రిమాండ్ కు తరలించినటువంటి రైతులను తక్షణమే విడుదల చేయాలని అనే డిమాండ్లతో కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తామని తెలిపారు. ఈ ప్రాంతానికి కార్పొరేట్ శక్తులు వచ్చి రైతుల భూములను లాక్కొని ఈతనల్ రక్కసిని పచ్చని పొలాల మధ్య మరియు మనసుల ప్రాణాలతో చెలగాటం ఆడడం దుర్మార్గమని, భవిష్యత్తులో అక్కడ 30 మంది దళితులకు ముడు ఎకరాల భూ పంపిణీ చేసిన 150 ఎకరాల భూమి ని ఈ కార్పోరేట్ శక్తులు ఈ కాంగ్రెస్ నాయకుల అండతో లాక్కునే ప్రయత్నం చేస్తారని, దానిపైన కూడా కమిషన్ చైర్మన్‌కు విన్నవిస్తామని తెలిపారు. ఈ ఇథనాలు ఫ్యాక్టరీ వలన తినే ఆహారం పీల్చే గాలి అన్ని కలిసితమై మా ప్రాణాలతో చెలగాటం ఆడుతూ.. భవిష్యత్తులో కూడా పుట్టేపోయే పిల్లలు కు వ్యాధులు వచ్చే ప్రమాదం తీవ్రంగా ఉందని, పది కిలోమీటర్ల వరకు కూడా దుర్గంధం వాసనా వస్తుంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఈతనల్ ఫ్యాక్టరీ ని పెట్టడానికి వీల్లేదు అని రైతులు స్వచ్ఛందంగా ఆరు నెలల నుంచి నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేస్తూనే ఉన్నారని, అయినా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని, రైతులందరూ కూడా పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంకు తరలిరావాలని కోరారు.

# రాజోలి ఎస్ఐపై వేటు

## ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో రైతులపై అత్యుత్సాహం

### బాధ్యతల నుంచి తప్పిస్తూ పోలీస్ అధికారుల చర్యలు



**రాజోలి (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో ఎలాంటి విచారణ జరపకుండా దాడి ఘటనలో అత్యుత్సాహం ప్రదర్శించిన రాజోలి ఎస్సై జగదీష్ పై వేటు పడింది. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఆయన్ని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్ద ధన్వాడలోని ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో ముందు నుంచి రాజోలి ఎస్సై రైతులపై అత్యుత్సాహం ప్రదర్శించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నెల 4న జరిగిన ఘటనకు ఎస్సై ప్రవర్తనే ముఖ్య కారణంగా తెలుస్తోంది. ఘటన జరిగిన రోజు ఉదయం గ్రామంలోకి వెళ్లి రైతులను రెచ్చగొట్టినట్టు తెలుస్తోంది. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎస్సై ముందు నుంచి అత్యుత్సాహం ప్రదర్శించినట్లు రైతులు అంటున్నారు. ఘటన తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా.. రైతు నాయకులను బెదిరించడం ఊరిలోకి వెళ్లి భయభ్రాంతులకు గురిచేయడం.. వంటి చర్యలకు ఎస్సై పూనుకున్నాడు. ఈ నేపథ్యంలో జూన్ 4న జరిగిన ఘటనకు సంబంధించిన విషయంలో ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదును ఎలాంటి విచారణ జరపకుండా రైతులపై కేసులు నమోదు చేశారు. దీంతో కేసులో 12 మంది రిమాండ్ అయ్యారు. మరికొందరిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. రాజోలి ఇథనాల్ ఫ్యాక్టరీ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కావడంతో ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంది. ఈ మేరకు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు అన్నివిధాల కారణమైన రాజోలి ఎస్సైపై చర్యలు తీసుకోవాల్సిందిగా నిర్ణయించిన నేపథ్యంలో ఆయన్ని ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పోలీస్ అధికారుల నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమాయక రైతులపై అకారణంగా నమోదు చేసిన కేసుల్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఉత్తర్వులు జారీ

చిన్నధన్వాడ గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి, మరొకరి మధ్య భూవివాదం ఉన్నదని ఫిర్యాదు చేయగా రాజోలి ఎస్సై జగదీష్ సరిగ్గా స్పందించలేదు. దీంతో జూన్ 10న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణలో భాగంగా రాజోలి ఎస్సైను జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

## పబ్‌లో హంగామా..

- నటి కల్పికపై కేసు నమోదు

**హైదరాబాద్, జూన్12 (జనంసాక్షి) :** ప్రిజం పబ్ లో నానా హంగామా చేసిన నటి కల్పిక పైన పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 29న, రాత్రి సమయంలో పబ్‌కి వెళ్లిన కల్పిక అక్కడి సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి సమయంలో పబ్బులో తనకు కాంప్లిమెంటరీ కావాలని హంగామా చేయడంతో, అక్కడికి పోలీసులు వచ్చారు. పోలీసుల పైన కూడా కల్పిక దురుసుగా వ్యవహరించారు. అంతేకాకుండా పబ్బులో ప్లేట్లు గ్లాసులుతో పాటు ఫర్నిచర్‌ని కూడా కల్పిక ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును విచారించిన అనంతరం కోర్టు అనుమతి తో పోలీసులు నటి కల్పికపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది. సినీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న కల్పికపై ఇటువంటి ఆరోపణలు రావడంతో సినీ వర్గాల్లో కలకలం రేగింది.

# కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

### ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్



**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినేటెడ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు–, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# చట్టం ముందు అందరూ సమానులే

- కాళేశ్వరం కమిషన్ ముందు కెసిఆర్ హాజరుపై కోదండరామ్



**హైదరాబాద్, జూన్12 (జనంసాక్షి) :** చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రజా సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్లే కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరయ్యారని ఎమెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆయన హయాంలో రూ.లక్ష కోట్లు– వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, ఈ నేపథ్యంలో కేసీఆర్ విచారణకు హాజరైనందుకు కొందరు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం పార్టీ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్ జయంశంకర్, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పు చేస్తేం చట్టం ముందు ఎవరైనా నిలబడి సమాధానం చెప్పాల్సిం దేనన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం కూలిపోయి, అప్పులు మాత్రం మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఎదుట కేసీఆర్ నిజాలు చెబితే బాగుంటు–ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వింటు–దని, కేసీఆర్ పాలనలో అలాంటి అవకాశమే లేదన్నారు. రానున్న కాలంలో తెలంగాణ జనసమితిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేశ్, పల్లె వినయ్, నగర ప్రధాన కార్యదర్శి రాంచందర్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి పుష్పలతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

- చార్టెడ్ అకౌంట్లకు కేంద్రంగా హైదరాబాద్
- సీఏ విద్యార్థుల జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా, హైదరాబాద్ శాఖల ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన సీఏ విద్యార్థుల జాతీయస్థాయి సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు తో పాటు అనేక పరిశ్రమలకు కేంద్రంగా తెలంగాణ మారిందని అన్నారు. ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటితో అభివృద్ధిలో ప్రపంచ పటంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందని వివరించారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటికి వస్తున్న సీఏ విద్యార్థులకు కూడా వేదికగా మీ ముందు ఉందని అన్నారు. సీఏ కోర్స్ పూర్తి చేసుకుని వస్తున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భరోసా ఇచ్చారు. భారతదేశ ఆర్థిక, ధన, వినియోగ నైతికతకు మూల స్తంభంగా ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా నిలుస్తుందన్నారు. చార్టెడ్ అకౌంట్ టెంట్లు నైతికతకు కట్టుబడి ఉండాలని, టెక్నాలజీ ఆటోమేషన్ శరవేగంగా పెరుగుతున్న ఈ యుగంలో మీ నిజాయితీయే మీకు అత్యంత విలువైన ఆస్తి, మీ పని ఎల్లప్పుడూ నిజాయితీ, సమన్యాయం బాధ్యతను ప్రతిబింబించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. 1949 లో పార్లమెంటు చట్టంతో స్థాపించబడిన ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియన్ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. కష్టపడి సాధించాల్సిన ఉన్నత మార్గాన్ని ఎంచుకున్నందుకు సిఏ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సీఏ ప్రయాణం అంత సులభమైనది కాదు కానీ ఎంతో సార్థకమయింది, మీ విజయం కేవలం మీకు మాత్రమే చెందదు అది భారతదేశ పురోగతికి చేయూతనిస్తుందని, గొప్ప వృత్తి గౌరవాన్ని ఎప్పటికీ నిలబెట్టాలని తాను కోరుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం

- పార్టీ, ప్రభుత్వ పదవుల్లో బడుగులకు ప్రాధాన్యత
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో బీసీ నేతల భేటీ



**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ నియమిత పదవులలో, ప్రభుత్వ పదవులలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాదులో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బీసీ సంఘాల నేతలు కలిసి అభినందించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి ప్రతినిధుల బృందం.. ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం అమలు కోసం కృషి చేస్తున్న పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చని అందజేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో బడుగులకు న్యాయం చేసే దిశలో ఆలోచిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కులగనన జరగడానికి, కాంగ్రెస్ పార్టీలో బడుగులకు ప్రాధన్యత దక్కడానికి, కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఒప్పించి బీసీలకు న్యాయం జరిగేలా మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ పదవుల ఎంపికలో వందకు వంద శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మహిళకు కట్టబెట్టడం, అలాగే రెండవ సారి మంత్రివర్గ విస్తరణలో కూడా ఇదే ఒరవడిలో మొత్తం బీసీ ఎస్సీ ఎస్టీలకు మంత్రి పదవులు ఇవ్వడంతో పాటు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఉపాధ్యక్షులలో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే 70 శాతం పదవులు బడుగులకు ఇచ్చారని, అతి ముఖ్యమైన పిసిసి పొలిటికల్ అఫైర్స్ కమిటీ, ఇతర అన్ని కమిటీలలో కూడా బడుగులకు తగిన ప్రాధాన్యత కల్పించడం గొప్ప విషయం అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సమాచార కమిషనర్ లో బీసీలకు అన్యాయం జరిగిందని, దీనినీ తక్షణమే సరిదిద్ది బీసీలకు సమాచారం కమిషనర్ గా అవకాశం కల్పించాలని, రాష్ట్ర మంత్రివర్గంలో బీసీ మంత్రులకు ప్రాధాన్యత గల శాఖలు కేటాయించాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు. పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన బీసీ ప్రతినిధుల బృందంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, కో ఆర్డినేటర్ ఉప్పరి శేఖర్ సగర, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ నేతలు జాజుల లింగం గౌడ్, ఐలీ వెంకన్న, సింగం నగేష్, శంకరాచారి, నిద్ర సంపత్, దుర్గయ్య, బండి గారి వెంకన్న గౌడ్, భరత్ తదితరులు ఉన్నారు.

# పెద్దధన్వాడ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి

- తెలంగాణలో ఇథనాల్ కంపెనీల ఏర్పాటు మానుకోవాలి
- మంత్రి శ్రీధర్‌బాబు వైఖరిని ఖండించండి
- పాలమూరు అధ్యయన వేదిక పిలుపు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** పెద్దధన్వాడ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రైతుల జీవితాలతో చెలగాటమాడే విధంగా జూన్ 10న పత్రికల వారితో ఇథనాలు కంపెనీలు పెట్టుదేనని, ఆందోళనకారులపై చర్యలుంటాయని బెదిరింపు గొంతుతో మాట్లాడాడని పేర్కొన్నారు. ఆయన ఎన్నికలకు ముందు ఇథనాల్ పాలసీని తమ ప్రభుత్వం రాగానే సమీక్షిస్తామని చేసిన ప్రకటనను ఎందుకు వదిలేశారని, అధికారం చేతికొస్తే ప్రజలు కనిపించకుండా ఇలాంటి ప్రకటనలతో కాంగ్రెస్ అధికారం చిక్కుల్లో పడుతుందని తెలిపారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ కంపెనీ రద్దు చేసినట్టుగా మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇథనాల్ కంపెనీలు ఎందుకు రద్దు చేయరో రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజలు పేదవారు కావచ్చుగానీ స్వీయ గౌరవం లేని వారు కాదని, గత ప్రభుత్వం ఒకటి చెప్పి మరొకటి చేసిందనే ప్రజలు ఓడించారని, జిల్లాలో 12 మందిని ఎమ్మెల్యేలుగా గెలిపించింది భూములు కాపాడుకోవడానికి నీళ్లు సాధించుకోవడానికి, కాలుష్యం నుంచి రక్షించుకోవడానికి మాత్రమేనని ఈ వాస్తవం గుర్తించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలిపారు. జిల్లా భూములను కంపెనీల పెట్టుబడిదారులకు, సాగునీటిని నల్లగొండకు గుట్టలను మైనింగ్ కంపెనీలకు అప్పగించి ఇక్కడి ప్రజలు శాశ్వత నిర్వాసితులయ్యే పరిస్థితులు కల్పిస్తున్నారని, ఈ అశాంతి వల్లే ప్రజలు ఆందోళనలు చేస్తున్నారని గుర్తు చేశారు. పెద్ద ధన్వాడ ఉద్యమం అక్కడి 13 గ్రామాల ఉద్యమమని, రేపు ఇది తెలంగాణ వ్యాప్త పోరాటంగా బలపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం రైతులను బెదిరించి, హింసించి అక్రమ కేసులతో వేధించే విధానాలు మానుకోవాలని, లేకపోతే పెద్ద ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు.

# హైటెక్స్ వేదికగా గద్దర్ అవార్డులు : దిల్‌రాజు

**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుందని నిర్మాత దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ పురస్కారాలపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాకు వెల్లడించారు. అహ్మదాబాద్‌లో చోటు–చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆ విషాదరకర ఘటనపై మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం, అవార్డుల వివరాలు వెల్లడించారు 14 ఏళ్ల తర్వాత జరగనున్న అవార్డుల వేడుకను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌డీసీతోపాటు– ఇండస్ట్రీకీ ఉంది. ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. సమాచారశాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులకు చేరువవ్వాలని కోరుకుంటున్నాం. 2014 నుంచి 2023 వరకు.. బెస్ట్ ఫిల్మ్ (ఏడాదికి మూడు చొప్పు)కు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లు అవార్డులు అందుకుంటారు. ఉత్తమ చిత్రాలకుగానూ ఇలా నలుగురికి పురస్కారాలు ఇవ్వనుండడం తొలిసారి. అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370